


# విజయభాను




విశాఖపట్నం, శుక్రవారం 19-05-2023 | VIJAYABHANU DAILY * VISAKHAPATNAM | సంపుటి : 47 సంచిక : 207 పేజీలు : 08 వెల : 1 రూపాయి



## కర్నాటక సీఎంగా సిద్ధరామయ్య

### డిప్యూటీ సీఎంగా డీకే శివకుమార్ కర్నాటక సీఎం ఈ నెల 20న ప్రమాణ స్వీకారం

న్యూఢిల్లీ : కర్నాటక సీఎం పదవిపై తీవ్ర తర్జనభర్జనలు జరిపిన కాంగ్రెస్ అధిష్టానం ఎట్టకేలకు నిర్ణయం ప్రకటించింది. ఢిల్లీ కేంద్రంగా కొద్దిరోజులుగా సాగుతున్న కర్నాటకానికి తెరపడింది. కర్నాటక సీఎంగా సిద్ధరామయ్య పేరును కాంగ్రెస్ గురువారం అధికారికంగా ప్రకటించింది. సీఎం పదవికి చివరివరకూ రేసులో నిలిచిన కేపీసీసీ చీఫ్ డీకే శివకుమార్‌కు డిప్యూటీ సీఎం పదవి కట్టబెట్టారు. కాంగ్రెస్ నిర్ణయంతో సిద్ధరామయ్య కర్నాటక సీఎంగా రెండోసారి పాలనా పగ్గాలు చేపట్టనున్నారు. ఈనెల 20 మధ్యాహ్నం 12.30 గంటలకు సిద్ధరామయ్య ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. బెంగళూరులోని కంఠీరవ స్టేడియంలో ప్రమాణ స్వీకార కార్యక్రమం జరగనుంది. ఈ వేడుకకు విపక్ష నేతలందరినీ ఆహ్వానిస్తామని

తరువాయి 2లో..

## ఇళ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయండి

### ఇళ్ల నిర్మాణంలో వాడే మెటీరియల్ నాణ్యతను పరీక్షించండి

### ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి



అమరావతి, **(విజయభాను న్యూస్) :** పేదలకు మంజూరు చేసిన ఇళ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారులకు ఆదేశించారు. గురువారం గృహనిర్మాణ శాఖపై తాడేపల్లిలోని తన క్యాంప్ కార్యాలయంలో సమీక్ష చేపట్టారు. నవరత్నాల్లో భాగంగా పేదలందరికీ ఇళ్లు కార్యక్రమంపై సీఎం జగన్‌కు అధికారులు వివరాలు అందించారు.

గడచిన 45 రోజుల్లో హౌసింగ్ కోసం రూ.1085 కోట్లు ఖర్చు చేశామన్న అధికారులు. ఇప్పటివరకూ 3.70 లక్షల ఇల్లు పూర్తి. రూఫ్ లెవల్.. ఆపైన నిర్మాణంలో ఉన్నవి 5.01లక్షల ఇళ్లు. త్వరలోనే వీటి నిర్మాణం పూర్తవుతుందని వెల్లడించిన అధికారులు. మరో 45 రోజుల్లో వీటిని పూర్తిచేయడానికి చర్యలు తీసుకుంటున్నామన్న

తరువాయి 2లో..

### జనసేన పార్టీకి ఝలక్ ఇచ్చిన ఎన్నికల సంఘం




వార్త 8లో..

## ఒడిశా తొలి వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలును ప్రారంభించిన మోదీ



న్యూఢిల్లీ : ఒడిశా తొలి వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలును ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గురువారం వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా ప్రారంభించారు. పురి-హౌరా మధ్య నడిచే ఈ వందే భారత్ రైలు పశ్చిమ బెంగాల్‌కు రెండోది. దీనివల్ల ప్రయాణికులకు దాదాపు ఒక గంట సమయం ఆదా అవుతుంది. ఈ సందర్భంగా మోదీ రూ.8,000 కోట్లు విలువైన అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు. పురి, కటక్ రైల్వే స్టేషన్ల అభివృద్ధి ప్రాజెక్టులుబీ ఒడిశాలో రైల్ నెట్‌వర్క్ సంపూర్ణ విద్యుదీకరణ ప్రాజెక్టులు వీటిలో ఉన్నాయి. రైల్ నెట్‌వర్క్ సంపూర్ణ విద్యుదీకరణ వల్ల నిర్వహణ ఖర్చులు ఆదా అవుతాయి, దిగుమతి చేసుకునే క్రూడాయిల్‌పై ఆధారపడటం

తరువాయి 2లో..

విలువైన అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ కూడా పాల్గొన్నారు. మోదీ మాట్లాడుతూ, వందే భారత్ రైళ్లను మన దేశమే సొంతంగా తయారు చేసిందన్నారు. నేడు మన దేశం 5జీ సేవలను మారుమూల ప్రాంతాలకు సైతం అందుబాటులోకి తెస్తోందన్నారు.

ఈ సందర్భంగా మోదీ రూ.8,000 కోట్లు

## మత్స్యకారులను మోసం చేస్తున్న వైకాపా ప్రభుత్వం

### మత్స్యకారుల ఆత్మీయ సమావేశంలో తెలుగుదేశం అధినేత చంద్రబాబు



పెందుర్తి / విశాఖపట్నం, విజయభాను న్యూస్ : రాష్ట్రంలో 20లక్షల మంది మత్స్యకారులు ఉంటే.. కేవలం లక్ష మందికి డబ్బులు ఇచ్చి జగన్ ప్రభుత్వం గొప్పలు చెప్పుకొంటోందని తెలుగుదేశం అధినేత చంద్రబాబు విమర్శించారు. వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి, అభివృద్ధికి కృషి చేసిన ఏకైక పార్టీ తెలుగుదేశం అని తెలిపారు. విశాఖ పర్యటనలో ఉన్న చంద్రబాబు.. వేపగుంటలోని మీనాక్షి కన్వెన్షన్ సెంటర్‌లో నిర్వహించిన మత్స్యకారుల ఆత్మీయ సమ్మేళనానికి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఉత్తరాంధ్ర జిల్లాకు చెందిన తెదేపా నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్ర బాబు మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం మొక్కుబడిగా కొంతమం దికి డబ్బులు ఇచ్చి మత్స్యకారులను మోసం చేస్తోందని మండిపడ్డారు.

మత్స్యకారుల కోసం అనేక సంక్షే మ కార్యక్రమాలు ప్రవేశపెట్టిన పార్టీ తెలుగుదేశం మాత్రమేనని ఆయన అన్నారు. "తొలిసారి మత్స్యకారుల బోట్లకు వీహెచ్ఎఫ్ (కమ్యూనికేషన్ సాధనం) పెట్టి ఎక్కడికక్కడ హెచ్చరి కలు జారీ చేశాం. అంతేకా కుండా మత్స్యకారుల ప్రాణాలు కాపాడడానికి లేటెస్ట్ టెక్నాలజీ వాడిన ప్రభుత్వం తెలుగుదేశం. అనేక రకాల సంక్షేమ కార్యక్రమాలు కూడా అమలు చేశాం. తెదేపా హయాంలో మత్స్యకారుల కోసం రూ.788 కోట్లు ఖర్చు చేశాం. ప్రమాదవశాత్తు మత్స్యకారులు ఎవరైన చనిపోతే వారి కుటుంబసభ్యులకు వైకాపా ప్రభుత్వం బెనిఫిట్స్ అందించట్లేదు. ఇది చాలా దుర్మార్గం. తెదేపా అధికారంలోకి రాగానే తప్పకుండా మత్స్యకారుల

తరువాయి 2లో..

## మత్తు ఇంజక్షన్ల ముఠా అరెస్ట్

### - మొబైల్ రికవరీ యాప్ ద్వారా స్మార్ట్ ఫోన్ల స్వాధీనం

### - పోలీస్ కమిషనర్ త్రివిక్రమ వర్మ




విశాఖ క్రైమ్ (విజయభాను న్యూస్): అనధికారిక ఎనస్తీషియా ఇంజక్షన్లు, గంజాయి విక్రయిస్తున్న ముఠాలను నగర పోలీసులు అదుపులోకి తీసుకోని భారీగా ఇంజక్షన్లు, గంజాయితో పాటు మొబైల్ రికవరీ యాప్ ద్వారా వంద స్మార్ట్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. సెబ్, టాస్క్ ఫోర్స్, సిసిఎస్ పోలీసులు దాడుల్లో ఈ వ్యవహారం బయట పడింది. ఈ సందర్భంగా సీపీ త్రివిక్రమ్ వర్మ గురువారం మధ్యాహ్నం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఇందుకు సంబంధించి వివరాలను వెల్లడించారు. గత రెండు రోజుల్లో మూడు కేసుల్లో పెంటజోన్ లేక్ టోట్ (60 బాక్సులు) 7వేలు శాంపిల్స్ స్వాధీనం చేసుకు న్నామన్నారు. పట్టుబడ్డ ఎనస్తటిక్ డ్రగ్ పశ్చిమ బెంగాల్లోని ఖరగ్ పూర్ నుంచి తీసుకు వచ్చి అమ్ముతున్నారని సీపీ తెలిపారు. అయితే ఇవి అనధికారికంగా అమ్మడానికి వీలులేదని, సంబంధిత డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా ఇవ్వరాదని, సదరు మత్తును తీసుకోవడం వల్ల శ్వాస సమస్యలు వస్తాయని చెప్పారు. అందుచేతనే వీటిని ఉపయోగించిన వారిని హెచ్చరించామని అన్నారు. సీతమ్మధార, పెందుర్తి పరిధిలలో పెంటజోన్ ఇంజక్షన్లను విక్రయిస్తున్న జి ఉమా మహేష్, బి వెంకటేషులను సెబ్ అధికారులు అదుపులోకి తీసుకొని 3300 పెంటజోన్ ఇంజక్షన్లు స్వాధీనం చేసుకున్నారని తెలిపారు. నిందితుడు ఉమామహేష్ ఇంట్లో సోదాలు చేస్తే లభించాయన్నారు. ఒక్కోక్కటి రూ.30లకి కొని రూ.300 అమ్ముతున్నారని, ఈ కేసుల్లో 10మందిని అరెస్ట్ చేయాల్సి ఉందన్నారు. అలాగే అల్లిపురం ప్రాంతంలో టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడులు చేసి రెండు కేసుల్లో ఆరుగురిని అదుపులోకి తీసుకొని భారీగా పెంటజోన్ ఇంజక్షన్లు, గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. మొబైల్ రికవరీ యాప్ ద్వారా సుమారు రూ.20 లక్షల విలువగల స్మార్ట్ ఫోన్ లను చోరీ, పోగొట్టుకున్న) సిసిఎస్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారని సిపి తెలిపారు. పై కేసుల దర్యాప్తులో చురుగ్గా పనిచేసిన వారిని సిపి అభినందించారు. సమావేశంలో సిపితో పాటు డీసీపీలు వి. విద్యాసాగర్ నాయుడు, కె. ఆనందరెడ్డి, క్రైం డీసీపీ జి. నాగన్న, ఎస్బి ఏడీసీపీ డి. గంగాధరం, టాస్క్ ఫోర్స్ ఏసీపీ త్రినాథరావు, సిసి ఎస్ సిఐ సత్యనారాయణ, సెబ్ సీఐ వెంకట్రావు, సీఐ తిరుమలరావు, టాస్క్ ఫోర్స్ ఎస్ఐ శంకర్రావు, తదితరులు పాల్గొన్నారు.



# ఆకట్టుకున్న చిన్నారుల హస్తకళా ప్రదర్శన




ములగాడ (విజయభాను న్యూస్): గత పది రోజులుగా కొనసాగుతున్న వేసవి గ్రంథాలయ వేసవి శిక్షణ శిబిరంలో భాగంగా మల్కాపురం గ్రంథాలయంలో చిన్నారులు తయారుచేసిన కళాకృతులు అందరినీ ఆకర్షించాయి. ముఖ్యంగా జేసు,ధనుష్ తయారుచేసిన లైట్ హౌస్, అజయ్ తయారుచేసిన ఇల్లు, ధనుష్, పర్వీన్ తయారుచేసిన గ్రీన్ హౌస్, జ్యోతిర్మయి, శ్రీ శాంత్, మాధవ్ , రుత్విక్ ,లిఖిత్ తయారు చేసిన ఫేసు ఫ్రేమ్,సంతోష్ కుమార్, అభిరామ్ తయారుచేసిన ఫోటో ఫ్రేమ్, సమత, సునీత, సంజన, పర్వీన్ తదితరులు తయారు చేసిన బొకేలు, సిద్ధార్థ, జతిన్ తదితరులు తయారుచేసిన గ్రీటింగ్ కార్డులు మొదలైనవి ఆహుతులను అలరించాయి. వీటిని చిన్నారులు ఎంతగానో ఇష్టపడ్డారు. వీటిని తయారు చేయడానికి రిసోర్స్ పర్సన్స్ గా వ్యవ హరించిన వై.అనసూయ దేవి, లావణ్య, అలేఖ్యలను అంతా ప్రశంసించారు. అనంత రం నీతి కథలను కార్మిక నాయకులు బి.సత్యానందం ఆసక్తికరంగా తెలియ జేశారు. కె. సత్తిరాజు శిబిరా నిర్వాహ కులను సత్కరిం చారు. ఈ క్యాంపులో సుమారు 50 మంది చిన్నారులు పాల్గొని పుస్తకాలను చదివారు. మొత్తం కార్యక్రమాలను గ్రంథాలయా ధికారి వి. అజయ్ కుమార్ ,జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రామ్ అధికారి ఇ.పి.ఎస్ భాగ్యలక్ష్మి పర్యవేక్షించారు.

# శ్రీ బంగారమ్మ తల్లి అమ్మవారిని దర్శించుకున్న సిఐ పి.రంగనాథం

## వనిత ఉషోదయ యువజన సేవా సంఘం ఆధ్వర్యంలో ఉచితంగా ప్రసాదాలు పంపిణీ



**సబ్బవరం, విజయభాను న్యూస్** : సబ్బవరం మండలం, సబ్బవరం మేజర్ పంచాయతీ ,గొర్లివానిపాలెం గ్రామంలో గ్రామ ప్రజలు ఆరాధ్యదైవమైన అమ్మలగన్నమ్మ ఆదిపరాశక్తి శ్రీ బంగారమ్మ తల్లీ కుంచా లమ్మతల్లి పండుగ అనుపు మహోత్సవం సందర్భంగా అమ్మవారికి గురువారం ఉదయం 5 గంటల నుంచి ధూప, దీప, నైవేద్యాలతో ప్రత్యేక పూజలు ఆలయ కమిటీ నిర్వా హకుల ఆధ్వర్యంలో నిర్వహిం చారు. సబ్బవరం సిఐ పి రంగనాథం ముఖ్యఅతిథిగా పాల్గొని అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలు సేకరించారు. అనంతరం వనిత ఉషోదయ యువజన సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత ప్రసాదాల పంపిణీ కార్యక్రమాన్ని సిఐ రంగనాథం ప్రారంభించారు. సాయంత్రం ఐదు గంటల నుండి అమ్మవారి ఘటాలతో స్వామి గరిడీలతో ,చిటికెలు భజనీలతో, నవదుర్గ అమ్మవారి వేషాలతో గ్రామ పురవీధుల్లో ఊరేగిస్తూ అనుపు మహొత్సవం జరిగింది . రాత్రి 7 గంటల నుండి పలు సంస్కృత కార్యక్రమములు భక్తులని ఆకట్టుకున్నాయి.

ఈ కార్యక్రమంలో...

మేజర్ పంచాయతీ సర్పంచ్ ప్రసాదరావు, శ్రీ సూర్య మెడికల్ షాప్ అధినేత బాదిరెడ్డి లక్ష్మణ, గండి దేముడు బాబు గొర్లి రమణ, గండి హనుమంత్, వనిత ఉషోదయ యువజన సేవా సంఘం సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు ,గ్రామ పెద్దలు ,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# పోటీలలో విజేతలను అభినందించిన వీసీ ప్రసాద రెడ్డి



**ఏయూ, విజయభాను న్యూస్ :** ఆంధ్రవిశ్వవిద్యాలయం ఉన్నత్ భారత్ అభియాన్ రీజినల్ కార్యాలయం ఆధ్వర్యంలో విద్యార్థులకు వక్తృత్వ పోటీలలో విజేతలుగా నిలచిన విద్యార్థులను ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి గురువారం తన కార్యాలయంలో అభినందించారు.

ఉన్నత భారత్ అభియాన్ లక్ష్యాలకు అనుగుణంగా కళాశాలల వారీగా ఈ పోటీలను నిర్వహించారు. వీటిలో అత్యంత ప్రతిభకనబరచిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు, బహుమతులను ప్రధానం చేశారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్, ఐఏఎస్ఈ ప్రిన్సిపాల్ ఆచార్య టి.శోభశ్రీ, యుబిఏ నోడల్ అధికారి ఆచార్య జి.నాగరాజ, ప్రాంతీయ సమన్వయకర్త బి.పావని, డాక్టర్ సోనీ హవీల, ఏన్ఎస్ఎస్ సమన్వయకర్త ఆచార్య ఎస్.హరనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# పశ్చిమ వైకాపా సమన్వయ కర్త ఆడారి ఆనంద్ కు అభినందనల వెల్లువ





ములగాడ (విజయభాను న్యూస్) : పారిశ్రామిక ప్రాంత జీవీఎంసీ 60 వ వార్డు కోర్మాండల్ చింత చెట్టు వద్ద గురువారం దళిత సంఘాల అద్వైర్యంలో ఏర్పాటు చేసిన సమావేశం లో దళితులు సి. ఎం. వై. ఎస్. జగన్ కు, పశ్చిమ నియోజక వర్గ వైకాపా సమన్వయ కర్త ఆడారి ఆనంద్ కుమార్ కు అభినందనలు తెలియజేసారు. మార్చ్ 29 స్కూల్ బ్యాగ్ లు కుట్టుకునే వ్యక్తి ములగాధ కనకరాజు షాపును తొలగింపులో స్థానిక కార్పొరేటర్ హస్తం ఉందనే ఆరోపణలు వెల్లువెత్తిన విషయం తెలిసిందే. ఈ విషయం తెలుసుకున్న విశాఖ పశ్చిమ వైకాపా సమన్వయ కర్త ఆడారి ఆనంద్ తమ సొంత నిధులతో షాప్ నిర్మించి ఇవ్వడం, సి ఎం జగన్, కార్పొరేటర్ సురేష్ ను పార్టీ నుంచి తొలగించడం తో దళితులు సంబరాలు చేసుకుంటూ అభినందన సభ లో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కు ముఖ్య మంత్రి జగన్ చిత్ర పటాలకు పాలాభిషేకం చేసుకుని అభినందనలు తెలుపుకుని సంబరాలు చేసుకున్నారు. అనంతరం దళిత నాయకులు మాట్లాడుతూ జగన్ తీసుకున్న నిర్ణయం గొప్పది అని ఇలా చేసి దళితుల మనస్సులో స్థానం సంపాదించు కున్నారని, కార్పొరేటర్ పి. వి. సురేష్ ను మళ్ళీ పార్టీ లోనికి వచ్చే ప్రయత్నాలు చేస్తున్నారని ఆయనను గాని తిరిగి పార్టీ లో తీసుకుంటే దళితుల అభిమానాన్ని కోల్పోతారని అన్నారు. ఈ కార్యక్రమం లో సీనియర్ దళిత నాయకులు కాకర రమణ, పునుగు రమణ, కింతడా రాజశేఖర్ పెద్దాడ కుంచరావు, గుడాల బాబురావు, పెద్దాడ ప్రసాద్, భీంజీ, జై భీమ్ యూత్ సభ్యులు గుడాల ఈశ్వర్ రావు అనపర్తి సైదా సుదర్శన్, తాంతటి సంపత్, మూర్ధని త్రినాథ్, మనోహర్ ఆంగా రామ్ ప్రసాద్,ఆంగా వర్మ, మైదీ శంకర్ రావు బిల్డర్ శ్రీను, పెయ్యాలా సిధార్థ, కాకర రాజు లు పాల్గొన్నారు.

# నరవ క్వారిలో ఈతకి దిగిన ఇద్దరు విద్యార్థులు గల్లంతు

## – గాలింపు చర్యలు చేపట్టిన పెందుర్తి పోలీసులు





పెందుర్తి/విశాఖ క్రైమ్ (విజయభాను న్యూస్) : విశాఖ ఇంజనీరింగ్ కాలేజీలో డిప్లమా చదువుతున్న ఇద్దరు విద్యార్థులు ఉదయం పరీక్షలు రాసి తర్వాతఇంజనీరింగ్ కాలేజీ వెనుక గుంతల తలపించినచెరువులోకి దిగి ఇద్దరు విద్యార్థులు గల్లంతయ్యారు.మళ్ళ రాజేష్, నిఖిల్, (17) విశాఖ పాలిటెక్నిక్ కాలేజీ విద్యార్థులుగా గుర్తింపు.గాలింపు చర్యలు చేపట్టిన పెందుర్తి పోలీసులు. నరవ క్వారీలో అక్రమంగా తవ్వకాలు జరగడం వలన ఇక్కడ పెద్ద గొయ్యిలు ఏర్పడి వర్షాలు పడినప్పుడు కొండనీరు అంతా కూడా ఈ గోతిలో చేరడం వలన ఇది చెరువుని తలపించే విధంగా ఉండడంతో తరచుగా అక్కడికి విద్యార్థులు యువకులు ఈతకు దిగి తమ ప్రాణాలను కోల్పోతున్నారు. దీనిపై ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు స్పందించి, తగు చర్యలు చేపట్టాలని ప్రమాద సూచక బోర్డులు పెట్టాలని చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని, స్థానికులు కోరారు. ఈ సంఘటనపై పెందుర్తి పోలీసులు ఘటన స్థలానికి వచ్చి కేసు దర్యాప్తు చేస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# ఆంధ్రవిశ్వవిద్యాలయంలో చలివేంద్రం ప్రారంభం




**ఆంధ్రాయూనివర్శిటీ, (విజయభాను న్యూస్) :** ఆంధ్ర విశ్వ విద్యాలయం జాతీయ సేవా పథకం ఐఏఎస్ఈ యూనిట్ ఆధ్వర్యంలో చలి వేంద్రాన్ని ఏర్పాటు చేశారు. పరిపాలనా భవనం కూడలి వద్ద ఏర్పాటు చేసిన చలి వేంద్రాన్ని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వర్సిటీ విద్యార్థు లకు, ఉద్యోగులకు మజ్జిగ పంపిణీ చేశారు. సామాజిక బాధ్యతగా విద్యార్థులను భాగస్వాములను చేస్తూ ఇటువంటి కార్యక్రమం నిర్వహించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఎన్ఎస్ఎస్ విద్యార్థులు కాలానుగుణంగా స్పందించడం, ప్రజలకు సేవ చేసే విధంగా నడుచుకోవడాన్ని వీసీ అభినందించారు.

కార్యక్రమంలో ఐఏఎస్ఈ ప్రిన్సిపాల్ ఆచార్య టి.శోభశ్రీ, ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త ఆచార్య ఎస్.హరనాథ్, ప్రోగ్రాం అధికారిణి కె.ప్రసన్న, ఆచార్య టి.షారోన్ రాజు, డి.నాగరాజ్ కుమారి, ఉద్యోగులు, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు పాల్గొన్నారు.

# అధిక ఉష్ణోగ్రతల పట్ల కార్మికులు అప్రమత్తంగా ఉండాలి



గాజువాక (విజయభాను న్యూస్) : ప్రస్తుతం దేశములో, రాష్టంలో పెరుగుతున అధిక ఉష్ణోగ్రతల కారణంగా కార్మికులకు ఎదురయ్యే ఆరోగ్య సమస్యలు పట్ల జాగ్రత్త వహించాలని విశాఖ సర్కిల్ 1 సహాయ కార్మిక కమీషనర్ ఎస్ మోహన లక్ష్మి హెచ్చరించారు.

విశాఖలో పరిశ్రమ,కర్మాగారముల,నిర్మాణరంగ సంస్థల యజమానులు అవగాహన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ కార్మికశాఖ తగిన అవగాహనను యజమానులకు కల్పించవలసినదిగా ఆదేశములు కార్మికశాఖ జారిచేసి ఉన్నారని అందులో భాగంగా పనిగంటలను ఉదయం, సాయంత్రము వేళలకు మార్పు చెయ్యాలని కార్మికులకు పీస్రేట్ధరలను ప్రభుత్వ నియమముల ప్రకారము అందించాలని సూచించారు. ~~పనిప్రాంగణములో తగిన తాగునీటి సదుపాయం కల్పించాలి.~~ అత్యవసర ఐస్ప్యాక్మరియువడదెబ్బ నియంత్రణ పదార్థములను కార్మికులకు అందుబాటులోఉంచాలని,కార్మికులకు ఆరోగ్య పరీక్షలు ఆరోగ్యశాఖ సహకారముతో నిర్వహించాలని, ఓ ఆర్ ఎస్ పాకెట్లు, అవసరమైన ఔషధములు అందించాలని అన్నారు. అత్యధిక ఉష్ణోగ్రతల దగ్గర పనిచేయు కర్మికులకు విధ్యుత్ ఉప కరణాల ద్వారా తగిన కూలి, సదుపాయములు యజమానులు కల్పించాలని వడదెబ్బతగిలినకార్మికులకు అంబులన్స్, వడదెబ్బ నియంత్రణ పరికరములు అందుబాటులోఉంచి, సాధారణ నియమావళి అనుసరించి చికిత్స అందించాలనిసుచించారు. కూల్రూఫ్, విండోషాడో వంటి సహజ పద్దతలను యజమానులు తమ పరిశ్రమలలో అనుసరించాలని తెలిపారు. లేని యెడల చట్టపరమైన చర్యలుంటాయని ఆమె తెలిపారు.

# ఘనంగా పాతకర్ణవానిపాలెం గ్రామదేవత దుర్గమాంబ పండుగ



గాజువాక (విజయభాను న్యూస్ ): పాతకర్నవానిపాలెం గ్రామ దేవత శ్రీ దుర్గమాంబ అమ్మవారి పండుగ కమిటీ ఆద్వర్యంలో ఘణంగా నిర్వహించారు. జాతరలో బాగంగా కాంతార సీనిమా నృత్యం భక్తులను ఆకట్టుకుంది. చిన్నపిల్లలు సీతారామ లక్ష్మణ హనుమాన్ వేషధారణ చేసారు. అనంతరం పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు సిరసపల్లి అప్పారావు సాలాపు నూకరాజు గొంతిన దేముడు సత్యనారాయణ కట్టా పద్మ గీతాసింగ్ సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# విజయభాను

## సంపాదకీయం

### సంక్షేమంలో కేరళమార్గం !

పేదలకు పని కల్పించి గౌరవంగా జీవించడానికి ఉపకరించే మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టం పీకనులిమేందుకు మోడీ సర్కారు చేయని ప్రయత్నం లేదు. ఈ దశలో ఆ చట్టాన్ని పట్టణ ప్రాంతాలకు కూడా విస్తరింపజేయడం ద్వారా కేరళలోని లెఫ్ట్ డెమొక్రటిక్ ఫ్రంట్ ప్రభుత్వం 'ఉపాధి హామీ కార్మికుల సంక్షేమ నిధి బోర్డు'ను కూడా ఏర్పాటు చేసి ఉపాధి హామీ పట్ల తన తిరుగులేని నిబద్ధతతను చాటుకుంది.

వామపక్షాల ఒత్తిడితో ఊపిరిపోసుకున్న జాతీయ ఉపాధి హామీ చట్టం గ్రామీణ పేదలకు ఒక వరంగా నిలిచింది. పనులు బాగా కల్పించిన చోట వలసలు తగ్గాయి. చెరువు పూడికతీతల వల్ల భూగర్భ జలాలు పెరిగాయి. ఈ చట్టం ప్రారంభంలో 90 శాతం కార్మికుల ద్వారా, 10 శాతం మెటీరియల్ ద్వారా చేయాలని నిర్ణయించింది. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఒక పథకం ప్రకారం దీనిపై దాడి చేస్తోంది. నిధుల కేటాయింపులు, పనిదినాల్లో కోత పెట్టి ఈ చట్టాన్నే నిర్వీర్యం చేయాలని చూస్తోంది. కార్మికుల పనులకు కేటాయించే నిధులను భారీగా తగ్గించి, మెటీరియల్ వర్క్‌ను 40 శాతానికి పెంచడంతో పనిదినాలు భారీగా తగ్గిపోయాయి. 2021-22లో రూ.98,467 కోట్లు వ్యయం చేస్తే, 2022-23లో రూ.73 వేల కోట్లకు కుదించింది. 2023-24 బడ్జెట్‌లో కేవలం రూ.60 వేల కోట్లే కేటాయించారు. గతేడాది సవరించిన అంచనా కేటాయింపుల్లో 33 శాతం కోత పెట్టారు. పథకంలో మోసాలను అరికట్టే పేరుతో హైటెక్ చర్యలను కార్మికులపై బలవంతంగా రుద్దుతోంది.

ఉపాధి కల్పన నుంచి చెల్లింపుల వరకూ కొత్త పద్ధతులు అమలు చేస్తోంది. నేషనల్ ఇన్ఫర్మేటిక్స్ సెంటర్ (ఎన్ఐసి) నిర్వహిస్తున్న ఉపాధి హామీ పోర్టల్ పరిధిలోకి అన్ని రాష్ట్రాల, కేంద్రపాలిత ప్రాంతాలను తీసుకొచ్చింది. రాష్ట్రాలు నేరుగా ఈ పోర్టల్‌లోనే అప్‌లోడ్ చేయాలి. కార్మికుల హాజరుకు సంబంధించి నేషనల్ మొబైల్ మానిటరింగ్ సిస్టమ్ పేరుతో (ఎన్ఎంఎంఎస్) హాజరు నమోదుకు ఈ ఏడాది జనవరి నుంచి యాప్ ప్రవేశపెట్టింది. పని ప్రదేశంలో కార్మికుల ఫొటోలను రెండుసార్లు తీసి జియో ట్యాగింగ్ చేసి యాప్‌లో అప్‌లోడ్ చేయాలి. వీటిని సంబంధిత ఉద్యోగులు ధ్రువీకరించాల్సి ఉంది. ఇంటర్నెట్ కనెక్టివిటీ సరిగా లేకపోవడంతో ఈ యాప్‌లో హాజరు నమోదు చేసుకోవడం కోసం కార్మికులు గంటల తరబడి ప్రయాసపడాల్సి వస్తోంది. ఈ పద్ధతి గత ఐదునెలలుగా రాష్ట్రంలో అమలవుతోంది. ఆధార్ ఆధారంగా చెల్లించే పద్ధతి (ఎబిపిఎస్) ప్రవేశపెట్టింది. దీంతో... ఆధార్, బ్యాంకు ఖాతాల అనుసంధానం కోసం బ్యాంకుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. మరోవైపు పని ప్రదేశంలో మౌలిక వసతులు కల్పించడం లేదు. ఏటా ఫిబ్రవరి నుంచి జూన్ వరకూ చెల్లించే సమ్మర్ అలవెన్స్‌ను రద్దు చేసింది. చేసిన పనికి నెలల తరబడి వేతనాలివ్వడం లేదు. ఇళ్ల నుంచి బయటకు రాలేని మండుటెండలు కాస్తున్న ఈ కాలంలో కూడా రెండుపూటలా పనిచేయించడం వల్ల రాష్ట్రంతోపాటు దేశవ్యాప్తంగా అనేకమంది ప్రాణాలు కోల్పోయారు. వంద రోజులు పని కల్పించాల్సి ఉండగా, మన రాష్ట్రంలో సగటున 50 పనిదినాలకు మించి కల్పించడం లేదు. గతంలో పనిచేసే చోట ఎండ తీవ్రత నుంచి రక్షించడానికి టెంట్లు, మంచినీరు, ఒఆర్ఎస్ ప్యాకెట్లు, మజ్జిగ వంటి సౌకర్యాలు కల్పించేవారు. అవేవీ అమలుకు నోచడం లేదు.

ఉపాధి హామీ చట్టం కోసం ఒత్తిడి చేసిన వామపక్షాలు తాము అధికారంలో ఉన్న సమయంలో పట్టణ ప్రాంతాలకు సైతం విస్తరిస్తూ, కేరళ, త్రిపుర, పశ్చిమ బెంగాల్‌లో అమలు చేశాయి. వీటికి కేంద్రం నుంచి రూపాయి కూడా ఇవ్వలేదు. పలు ప్రతిపక్ష పాలిత రాష్ట్రాలుసైతం అమలు చేసినా... బిజెపి పాలిత రాష్ట్రాలకు పట్టలేదెందుకో! కేరళ మోడల్‌గా దేశానికి విద్య, వైద్యం, ఉపాధి... ఇలా అనేక అంశాల్లో దిశానిర్దేశం చేస్తోన్న పినరయి విజయన్ ప్రభుత్వం తాజాగా ఉపాధి హామీ కార్మికుల సంక్షేమ నిధి బోర్డును అమలులోకి తీసుకొచ్చింది. వారి కుటుంబాలకు పెన్షన్, వివాహ సమయంలో, చదువుకు ఆర్థిక సహాయం... ఇలా సంక్షేమాన్ని అమలు చేస్తోంది. గ్రామీణ ఉపాధి హామీ, అయ్యంకాళి ఉపాధి హామీ పథకాల్లో భాగమైన 1.5 లక్షల కుటుంబాలు ఈ పథకం ద్వారా లబ్ధిపొందనున్నాయి. ఇప్పటికైనా కేంద్రం నిరుపేదలకు కూడుపెట్టే ఉపాధి హామీని చిత్తశుద్ధితో అమలుచేయాలి. సంక్షేమాన్ని విస్మరించి, మతోన్మాదాన్ని, మత విభజనను నమ్ముకోవడంతో కన్నడ నాట జనం ఇచ్చిన తాజా తీర్పు పాలకులకు కనువిప్పు కావాలి.

## అక్కరమాని ఆరోగ్యం మెరుగుపడాలని ఎల్లమ్మ తల్లికి ప్రత్యేక పూజలు




మద్దిలపాలెం (విజయభాను న్యూస్) : విశాఖ తూర్పు నియోజకవర్గం పరిధిలో గల జీవీఎంసీ 18 వ వార్డులో స్థానిక మత్స్యకార యువత ఆధ్వర్యంలో విశాఖ తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త అక్కరమాని విజయనిర్మల ఆరోగ్యం త్వరగా మెరుగుపడాలని ఎల్లమ్మ తల్లి దేవాలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన యువత. ఈ కార్యక్రమనికి ఉమ్మడి కళ్యాణ్, మారుపల్లి పరదేశి, మారుపల్లి బుజ్జి, మారుపల్లి రాజు, వాసుపల్లి కనకరాజు, రమేష్, రమణ, లోకేష్, పండు, తదితరులు హాజరయ్యారు

## అనకాపల్లి జిల్లా పోలీసులకు హెట్రో గ్రూప్ వారు కంప్యూటర్ల వితరణ

**- కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ నిధుల నుండి జిల్లా ఎస్పీ కే.వీ మురళీకృష్ణ కు అందజేత**




అనకాపల్లి (విజయభాను న్యూస్) : హెట్రో గ్రూప్ ఆఫ్ కంపెనీస్, నక్కపల్లి, అనకాపల్లి జిల్లా పోలీసులకు కంపెనీ సి.ఎస్.ఆర్ నిధుల నుండి 10 డెస్క్ టాప్ కంప్యూటర్లను జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ కు అందజేశారు. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ నిధుల నుండి హెట్రో గ్రూప్ ఆఫ్ కంపెనీ ప్రతినిధులు జిల్లా పోలీస్ కార్యాలయంలో 10 డెస్క్ టాప్ కంప్యూటర్ లు సుమారు దీని విలువ రూ,, 6,50,000/- విలువ కలిగినవి, అనకాపల్లి జిల్లా పోలీసులకు పరిపాలన అవసరమైన కంప్యూటర్లను జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ కు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ కంపెనీ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ (పరిపాలన) బి.విజయభాస్కర్, అనకాపల్లి సబ్ డివిజన్ డిఎస్పి వి.సుబ్బరాజు,హెట్రో కంపెనీ చైర్మన్ బండి పార్థసారథి రెడ్డి ఆదేశాల మేరకు కంపెనీ ప్రతినిధులైన వైస్ ప్రెసిడెంట్ ప్రభాకర్, అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ కుల్లాయి రెడ్డి, జి.ఎం ఫైనాన్స్ సుబ్బారెడ్డి, సి.ఎస్.ఆర్ హెడ్ సుధాకర్, హెచ్ఆర్ సీనియర్ జి.ఎం రాజా రెడ్డి, అసిస్టెంట్ జనరల్ మేనేజర్ సెక్యూరిటీ ఎన్.ఎస్.ఎన్. మూర్తి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



జులుమూరు మండల పరిధిలోని రాణా సచివాలయ పరిధి హుస్సేన్ పురం పంచాయతీలో 119వ రోజు గడపగడపకు మన ప్రభుత్వంలో భాగంగా బాబాజీ పేట, తమ్మయ్య పేట, తమ్మయ్యపేట కాలనీలలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ప్రారంభించి ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పథకాలు అందుతున్న తీరును స్వయంగా అడిగి తెలుసుకుంటున్న మాజీ డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణ దాస్.ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

## కవి సమయం

### పరిశుభ్ర ధరిత్రి

ఆరోగ్యమే మహా భాగ్యం అన్నది ఆర్యోక్తి  
బలవర్ధక ఆహారం చక్కని పరిసరాలు చల్లని గాలి ,  
కల్మాష రహిత మనస్సు ఆరోగ్య హేతువు  
శుచి శుభ్రత దైనందిన జీవితం లో అవసరాలు  
పరిశుభ్రత నెలకొన్న చోత దైవత్వం వెల్లివిరుస్తుంది  
మనసుకు పట్టిన మకిలి ,సంకుచితత్వం ప్రక్షళనతో  
కాలుష్య రహిత సమాజం సాధ్యం  
పరిశుభ్రమైన ఈల్లు లక్ష్మీదేవికి ఆవాసం  
స్వచ్ఛత సాధనయే మన లక్ష్యం కావాలి  
పంచ భూతాల్లో ఒకతైన ధరిత్రి  
మన ఉనికికి ఆధారం  
పవిత్ర భూమిని పరిషుద్ధం గా  
తీర్చిదిద్దదమే మనందరి నైతిక బాధ్యత, కర్తవ్యం

కవిత రచన :  
సి. ప్రతాప్

## పంచాంగం

మాసం : వైశాఖం, చతుర్ధశి రా. 9.09  
అశ్వని ఉ. 6.58 వ.సా. 4.41ల 6.18

శుక్రవారం  
19-05-2023

a **మేషం** : ప్రముఖుల సహాయంతో ఒక సమస్య నుంచి క్షేమంగా బయట పడతారు. ఖర్చులు, చెల్లింపులు ప్రయోజనకరంగా ఉంటాయి. ఇతరుల విషయా లకు దూరంగా ఉండటం క్షేమదాయకం. రుణం ఏ కొంతైనా తీర్చాలన్న మీ సంకల్పం నెరవేరుతుంది. స్త్రీలు గృహాలంకరణ, విలాస వస్తువుల పట్ల శ్రద్ధ కనబరుస్తారు. b **వృషభం** :పారిశ్రామిక రంగాల వారికి కార్మికులతో సత్సంబంధాలు నెలకొంటాయి. క్యాటరింగ్ పనివారలు, చేతివృత్తుల వారికి ఆశాజనకం. తరచూ వేడుకలు, శుభకార్యాలలో పాల్గొంటారు. ఆరోగ్యం విషయంలో తగు జాగ్రత్తలు అవసరం. ఖర్చులు, చెల్లింపుల్లో ఏకాగ్రత వహించండి. విద్యార్థుల్లో ఏకాగ్రత, పట్టుదల చోటు చేసుకుంటాయి. C **మిధునం** : మీ యత్నాలు కొంత ఆలస్యంగానైనా పరిపూర్ణంగా పూర్తవుతాయి. నూతన పెట్టుబడులు, వ్యాపారాలకు అనుకూలం. చేపట్టిన పనుల్లో శ్రమాధిక్యత, ప్రయాసలు ఎదుర్కొంటారు. స్త్రీలకు బంధువుల వైఖరి నిరుత్సాహం కలిగిస్తుంది. అవివాహితులు శుభవార్తలు అందుకుంటారు. బంధువులతో మనస్పర్థలు తలెత్తుతాయి. d **కర్కాటకం** : వస్త్ర, బంగారం, వెండి, ఫ్యాన్సీ వ్యాపారులకు పురోభివృద్ధి. మిత్రుల సహకారంతో కొత్త యత్నాలు మొదలెడతారు. ఆధ్యాత్మిక విషయాలపట్ల ఆసక్తి పెరుగుతుంది. ఉద్యోగస్తులు పై అధికారులను మెప్పిస్తారు. నిరుద్యోగులకు ఇంటర్వ్యూలు అనుకూలిస్తాయి. స్పెక్యులేషన్ రంగాల వారికి నిరుత్సాహం తప్పదు. e **సింహం** :నిరుద్యోగులు, చేతి వృత్తుల వారికి ఆశాజనకం. వేడుకలు, శుభకార్యాల్లో అందరినీ ఆకట్టుకుంటారు. ఆధ్యాత్మిక చింతన పెరుగుతుంది. భాగస్వామిక చర్చల్లో కొత్త విషయాలు చోటు చేసుకుంటాయి. పారిశ్రామిక రంగాల వారికి ఊహించని చికాకులు ఎదురవుతాయి. ఆర్థిక లావాదేవీలు సామాన్యంగా ఉంటాయి. f **కన్య** :ఆత్మీయుల నుంచి ఆహ్వానాలు అందుకుంటారు. వ్యాపారాలకు కొత్త కొత్త పథకాలు, ప్రణాళికలు రూపొందిస్తారు. దంపతుల మధ్య పలు ఆలోచనలు చోటు చేసుకుంటాయి. ధన వ్యయంలో ఏకాగ్రత వహించండి. చేపట్టిన పనులు ఆశించినంత చురుకుగా సాగవు. ఎదురు చూడకుండానే మీకు కొత్త అవకాశాలు లభిస్తాయి. g **తుల** : ఖర్చులు, చెల్లింపుల్లో ఏకాగ్రత వహించండి. ద్విచక్ర వాహనంపై దూర ప్రయాణాలు మంచివి కాదని గమనించండి. వస్త్ర, ఫ్యాన్సీ, మందులు, రసాయన సుగంధ ద్రవ్య వ్యాపారులకు పురోభివృద్ధి. కోర్టు వ్యవహారాలలో ప్లీడరు, ప్లీడరు గుమస్తాలకు ఊహించని చికాకులు ఎదురవుతాయి. ఖర్చులు అధికమవుతాయి. h **వృశ్చికం** :ఆలయాలను సందర్శిస్తారు. బంధువులతో తెగిపోయిన సంబంధాలు బలపడతాయి. ఆత్మీయుల కలయిక సంతోషం కలిగిస్తుంది. వ్యాపారాభివృద్ధికై చేయు కృషిలో రాణిస్తారు. రావలసిన ధనం అందటంతో మీ ఆలోచనలు పలు విధాలుగా ఉంటాయి. మీ కార్యక్రమాలు, పనులు వాయిదా వేసుకోవాల్సి వస్తుంది. i **ధనుస్సు** :వ్యాపారాల విస్తరణలు, పరిశ్రమల స్థాపనలకు కావలసిన అనుమతులు మంజూరు కాగలవు. ఒక వ్యవహారం నిమిత్తం న్యాయవాదులతో సంప్రదింపులు జరుపుతారు. గృహంలో ఒక శుభకార్యానికి అనువైన పరిస్థితులు నెలకొంటాయి. మీ విలువైన వస్తువులు, పత్రాల విషయంలో తగు జాగ్రత్తలు అవసరం. j **మకరం** :స్త్రీలకు బంధువుల రాక వల్ల ఒత్తిడి, పనిభారం అధికమవుతాయి. పత్రిక, ప్రైవేటు సంస్థల్లోని వారికి యాజమాన్యం తీరు ఆందోళన కలిగిస్తుంది. చేతివృత్తులు, క్యాటరింగ్ పనివారలకు సదవకాశాలు లభిస్తాయి. ఏజెన్సీ, నూతన కాంట్రాక్టుల విషయంలో పునరాలోచన అవసరం. గృహ నిర్మాణాలు, మరమ్మతులు అనుకూలిస్తాయి. k **కుంభం** :తలచిన పనుల్లో జయం లాంటి శుభ సూచకాలున్నాయి. ఎంత ధనం వెచ్చించినా కోరుకున్న వస్తువు దక్కించుకుంటారు. స్త్రీలకు నూతన పరిచయాలు, చుట్టుప్రక్కల వారి నుంచి ఆహ్వానాలు అందుతాయి. హామీలు, మధ్యవర్తిత్వాలకు దూరంగా ఉండటం మంచిది. ఒక వ్యవహారం అనుకోకుండా మీకు అనుకూలిస్తుంది. L **మీనం** :ఆడిటర్లు, అకౌంట్స్ రంగాల వారికి ఒత్తిడి, పనిభారం అధికం. నిరుద్యోగులు చేపట్టిన ఉపాధి పథకాల్లో నిలదొక్కుకుంటారు. క్రయ విక్రయాలు లాభసాటిగా సాగుతాయి. కాంట్రాక్టర్లకు నూతన టెండర్ల విషయంలో లౌక్యం అవసరం. నూతన పెట్టుబడులు, లీజు, ఏజెన్సీలు లాభిస్తాయి.

## సువర్ణముఖి నదీ తీరమున వెలసిన శ్రీకాళహస్తీశ్వరుడు



సువర్ణముఖీ నదీ తీరమున వెలసిన ఈ స్వామి శ్రీకాళహస్తీశ్వరుడు. స్వయంభువు లింగము, లింగమునకెదురుగా వున్న దీపము లింగము నుండి వచ్చు గాలికి రెపరెపలాడును. శ్రీకాళహస్తిని దక్షిణ కాశీ అని అంటారు. ఇక్కడి అమ్మవారు జ్ఞానప్రసూనాంబ, అంబాత్రయములలో ఒకరు. శివలింగము ఇక్కడ వర్తులాకారము వలె గాక చతుస్రసముగ వుంటుంది. ఇది కార్తీకమాసంలో తప్పక సందర్శించవలసిన క్షేత్రం...

స్థల పురాణాల ప్రకారం ఇది బ్రహ్మకు జ్ఞానమును ప్రసాదించిన ప్రదేశం. వశిష్ఠుడు, సాలెపురుగు, పాము, ఏనుగు, బోయడు అయిన తిన్నడు (కన్నప్ప), వేశ్య కన్యలు, యాదవ రాజు, శ్రీ కాళహస్తీశ్వర మాహాత్మం (వ్రాసిన దూర్జటి) వంటి వారి కథలు ఈ క్షేత్ర మహాత్మ్యంతో పెనవేసుకొని ఉన్నాయి.

కన్నప్ప అనే వేటగాడు నిత్యం స్వామిని కొలుస్తుండేవాడు . అతని భక్తిని పరీక్షించడానికి స్వామి ఒకరోజు తన కంటినుండి నెత్తురు కార్చేడట. వెం టనే కన్నప్ప తన కన్ను పీకి స్వామి కంటికి అమర్చాడట. అప్పుడు స్వామి రెండవకంటి నుండి కూడ నెత్తురు కారటం మొదలయింది. భక్తుడె%న కన్నప్ప సందేహించకుండా తన రెండవకన్ను కూడా పీకి స్వామికి అమ ర్చాడు. స్వామి ప్రత్యక్షమె% భక్తుడె%న కన్నప్పని కరుణించి ముక్తి ప్రసాదిం చాడు. ఈ దేవాలయము చాలా పెద్దది, పై కప్పుపై రంగులతో చిత్రించిన అనేకములయిన చిత్రములు వున్నాయి. మణికుండేశ్వరాఖ్య అనే మంది రమువున్నది. కాశీ క్షేత్రములో వలె ఇక్కడ చనిపోయే వారికి పరమశివుడు ఓంకార మంత్రమును, తారక మంత్రమును ఉపదేశించి మోక్షము ఇచ్చునని భక్తుల నమ్మకము. పాతాళ విఘ్నేశ్వరాలయం: దేవాలయ ప్రాంతము లోనే పాతాళ విఘ్నేశ్వరాలయము కలదు. దేవాలయమునకు సమీప ములోగల కొండపై భక్త కన్నప్పకి చిన్న ఆలయము నిర్మించారు. శ్రీకాళహస్తీశ్వరాలయము రాజగోపురము యొక్క సింహద్వా రము దక్షిణాభిముఖము. స్వామి వారు ఉత్తరాభిముఖులె% వుంటారు. ఆదిశంకరులు ఇక్కడ శ్రీ చక్రము స్థాపించారు. ఈ క్షేత్రమునకు గల ఇతర నామములు దక్షిణకె%లాసమనియు, సత్య మహా భాస్కరక్షేత్రమనియు, సద్యోముక్తిక్షేత్రమనియు, శివానం దైక నిలయమనియు పేర్కొనటం జరిగింది. మహా శివరాత్రినాడు ఇక్కడ బ్రహ్మాండమైన ఉత్సవం జరుగుతుంది.నాలుగు దిక్కుల దేవుళ్ళు: గుడి గర్భాలయంలోని శ్రీకాళ హస్తీ శ్వర, జ్ఞాన ప్రసూనాంబ విగ్రహాలు. శ్రీకాళహస్తీశ్వర ఆలయం నిర్మాణంలో ఒక ప్రత్యేకత ఉంది. ఇక్కడ వినాయ కుడు, శ్రీకాళహస్తీ శ్వరుడు, జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారు, దక్షిణా మూర్తి ఒక్కొక్కరు ఒక్కొక్క దిక్కునకు అభిముఖులె% ఉన్నారు. ఆలయ దర్శనం ద్వారా చతుర్విధ పురుషార్థ సిద్ధి లభిస్తుందనడానికి ఇది సూచన అని భక్తుల విశ్వాసం. పాతాళ

### సంకీర్తన

గణపతి ఉత్తరాభి ముఖునిగాను, జ్ఞాన ప్రసూనాంబ తూర్పు ముఖం గాను, కాళ హస్తీశ్వరుడు పశ్చిమ ముఖంగాను దక్షిణామూర్తి దక్షిణ ముఖం (మహా ద్వారం ఎదురు)గాను ఉన్నారు. కాళహస్తిలోని శివలింగం పంచ లింగాలలో వాయులింగంగా ప్రసిద్ధి చెందింది. (కంచి ఏకాంబరేశ్వరుడు పృథ్వీలిం గము, శ్రీరంగం వద్ద జంబుకేశ్వరుడు జలలిం గము, అరుణాచలంలో తేజోలింగము, చిదం బరంలో ఆకాశలింగము). స్వామి వాయుతత్వ రూపానికి నిదర్శనంగా గర్భగుడిలోని కుడివైపున ఉన్న రెండు దీపాలు ఎప్పుడూ చలిస్తూ ఉంటా యని చెబుతారు. రాహు కేతు క్షేత్రమని ప్రసిద్ధి పొందింది. పుత్ర శోకానికి గురైన వశిష్ట మహర్షికి పరమేశ్వరుడు పంచ ముఖ నాగలింగేశ్వరునిగా దర్శన మిచ్చాడట. ఈ నాగరూపమునే బ్రహ్మ దేవుడు కూడా అర్చిం చాడట. ఈ నాగరూపం కారణంగా ఈ క్షేత్రానికి రాహు కేతు క్షేత్రము అని పేరు వచ్చింది. సర్ప దోషము, రాహు కేతు గ్రహ దోషాలనుండి నివారణ కోసం ఈ స్వామిని పూజిస్తారు.

## శ్రీ సత్యదేవ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ



**అన్నవరం, విజయభాను న్యూస్** :.కాకినాడ జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ సత్యదేవ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గురువారం మజ్జిగ పంపిణీ చేసారు.ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షుడు రేపాక.వీర్రాజు మాట్లాడుతూ గత వారం రోజులుగా ఉష్ణోగ్రతలు అధికంగా ఉండుట చేత రత్నగిరికి వచ్చే భక్తులకు,గ్రామస్థులకు తమ సంస్థ ద్వారా చల్లని మంజ్జిగను పంపిణీ చేసామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పదిలం బెన్నబాబు,వారనాసి.హర్ష,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బాలసదనం లో 1 నుంచి 5 వ తరగతి వరకు ప్రవేశానికి జూన్ 30 తేదీ లోపు ధరఖాస్తులు చేసుకోవాలి

**భీమునిపట్నం, విజయభాను న్యూస్** : స్థానిక బాలసదనం లో 1 నుంచి 5 వ తరగతి వరకు ప్రవేశానికి బాలల నుంచి ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు భీమిలి బాలసదనం సూపరింటెండెంట్ కె.ప్రమీల తెలిపారు. స్త్రీ శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ బాలసదనంలో తల్లితండ్రులు లేని పిల్లలు,తల్లికానీ తండ్రి కాని లేని పిల్లలు ధరఖాస్తు చేసుకోవచ్చనీ చెప్పారు.

జూన్ 30 తేదీ లోపు ధరఖాస్తు చేసుకోవచ్చని, మరిన్ని వివరాలకు 789351 4460, 98485 24446 నంబర్లను సంప్రదించాలనీ ఆమె కోరారు.

## టీడీపీ అధినేతకు స్వాగతం పలికిన జిల్లా నాయకులు



భీమునిపట్నం, విజయభాను న్యూస్ : టీడీపీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి విశాఖ విమానశ్రయంలో పార్టీ శ్రేణులు ఘనస్వాగతం పలికారు. ఉత్తరాంధ్ర మూడు రోజుల పర్యటనలో భాగంగా బుధవారం సాయంత్రం విశాఖకు చేరుకున్న చంద్రబాబు నాయుడికి విశాఖ పార్లమెంట్ నియోజకవర్గం ఇంచార్జ్ ఎమ్. శ్రీ భరత్, భీమిలి నియోజకవర్గం ఇంచార్జ్ కోరాడ రాజబాబు, రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజులు అధినేతకు సాలువా కప్పి స్వాగతం పలికారు.

# మేము ఎవ్వరికి మా భూమి అమ్మలేదు



అనంతగిరి, విజయభాను న్యూస్ : అనంతగిరి మండలం పరిధిలో గల కొత్తూరు రెవిన్యూ లో చేరియున్న సర్వే నెంబర్ 47 లో విస్తీర్ణం 0-86 సెంట్ల జిరాయితి మెట్టు భూమి పై ఏ సంబంధం లేని శెట్టి.ఉమామహేశ్వరరావు అనే వ్యక్తి మా వద్ద భూమి కొన్నట్లు ఒక తప్పుడు డాక్యు మెంట్ సృష్టించి ఈ మధ్య కాలం లో మండలం లో కొనసాగుతున్న కొన్ని వాట్సాప్ గ్రూపుల్లో అక్రమ రిజిస్ట్రేషన్ అని పెడుతున్న తప్పుడి ప్రచారాల పై ప్రెత్యక్ష కధనం, వివరాల్లోకి వెళితే నా పేరు కొట్యాడ.ముత్యాలమ్మ సన్యాసి (లేటు ) మాది కొత్తూరు పంచాయితి శివలింగపురం గ్రామము నా భర్తది కొత్తూరు గ్రామము నన్ను పెళ్లి చేసుకున్నాక నా భర్త ఇల్లెరికంగా వచ్చి మా శివలింగపురం గ్రామం లోనే స్థిరపడ్డాము నా భర్త పేరు మీద తనకు వారసత్వాంగా ఉన్న భూ స్థిరస్తి కొత్తూరు రెవిన్యూ లో సర్వే నెంబర్ 47 లో విస్తీర్ణం 0-86 సెంట్లు కలదు ఆ భూమి నా భర్త తోబుట్టువు అయిన గాలి.చిన్నాలు %ఔ/శీ% సన్యాసిరావు కి పూర్వమే పసుపు కుంకుమ క్రింద తన జీవనోపాధి కొరకు ఇచ్చేయ్యడం జరిగింది, నాటి నుండి నేటి వరకు నా భర్త చెల్లి వాళ్ళ కుటుంబం సాగులోనే ఉంది, నా భర్త చెల్లి అయిన గాలి.చిన్నాలు హృద్దప్యం లోకి రావడంతో మా మేనల్లుడు అయినా గాలి.నరసింహమూర్తి సన్యాసిరావు కి 2008 వ సంవత్సరం నుండి గ్రామ పెద్దల సమక్షంలో సాగు హక్కు అప్పజెప్పడం జరిగింది, ఆభూమిలో నాటి నుండి నేటి వరకు నా మేనల్లుడే సాగు చేసుకుంటున్నాడు, మా యొక్క కష్ట సుఖాలు మా మేనల్లుడే చూసుకోవడంతో నా భర్త తన చెల్లికి పసుపు కుంకుమ క్రింద ఇచ్చిన 0-86 సెంట్ల భూమి ఆనాటికికూడా ఆన్ లైన్ రికార్డ్ల లో నా భర్త పేరు మీదే ఉండడం తో, శెట్టి.ఉమా మహేశ్వరరావు మాపై అప్పటికే తహశీల్దార్ వద్ద తప్పుడు పిర్యాదులు చేసి ఉండగా మేము ఎవ్వరికి మా భూమి అమ్మలేదు అని తహశీల్దార్ ఎదుట మా గ్రామ పెద్దలను తీసుకు వెళ్లి వివరించి చెప్పగా, ఆ విష్యాన్ని ఆనాటి తహసీల్దార్ గమనించి నా భర్త మరియు గ్రామ పెద్దల వాంఘ్ము లంతో మా మేనల్లుడు పేరు మీద గిఫ్ట్ డీడ్ రిజిస్ట్రేషన్ కి ఒప్పుకొణగా నా భర్త అయిన కొట్యాడ.సన్యాసి కొత్తూరు గ్రామ పెద్దల సమక్షంలో అనంతగిరి తహసీల్దార్ కార్యలయం లో మాట్లాడి 2018 వ సం"లో నా భర్త మనసు పూర్తిగా ఒప్పుకొని గిఫ్ట్ డీడ్ రిజిస్ట్రేషన్ మా మేనల్లుడు పేరుమీద చేసినాడు, ఆనాడు నా భర్త గిఫ్ట్ డీడ్ రిజిస్ట్రేషన్ చేసినప్పటి కి ప్రభుత్వ పథకాల కొరకు నా మేనల్లుడు ఆలోసించి, నా భర్త మరణించి నంతవరకు మోటేషన్ చేసుకోలేదు ఈ మధ్య కాలంలో నా భర్త మరణించగా, నేనే దగ్గరుండి నా మేనల్లుడు పేరు మీద మొటేషన్ నా సమ్మతితోనే చేయించినాను, అంతే తప్ప నా అల్లుడు ఏ అక్రమ రిజిస్ట్రేషన్ చేసుకోలేదు అని నా వాంఘ్ములంతో తెలియపరుస్తున్నాను. కావుననా మేనల్లుడు పై చేస్తున్న తప్పుడు ఆరోపణలు సరికావు అని తెలియ పరుస్తున్నాను, తప్పుడు ఆరోపణలు ఆపకపోతే పరువుణష్ట దావ వెయ్యడానికి మేము వెనకాడ బోమని కూడా తెలియపరుస్తున్నట్లు తన మాటల్లో తెలిపారు.

# లబ్ధిదారులకు ఋణాలు త్వరతగతిన మంజూరు చేయండి

### జివిఎంసి కమిషనర్ సి.ఎం.సాయి కాంత్ వర్మ






విశాఖపట్నం, విజయభాను న్యూస్ : టిడ్కో ఇండ్ల లబ్ధిదారులకు బ్యాంకు ఋణాలు త్వరతగతిన మంజూరు చేయాలని జివిఎంసి కమీషనర్ సి.ఎం.సాయికాంత్ వర్మ వివిధ బ్యాంకుల అధికారులకు విజ్ఞప్తి చేశారు. గురువారం ఆయన జివిఎంసి ప్రధాన కార్యాలయంలోని సమావేశ మందిరంలో జివిఎంసి పరిధిలోని అన్ని బ్యాంకుల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ త్వరలో రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డిచే దబ్బంద, సత్యనారాయణపురంలలోని టిడ్కో ఇండ్లు ప్రారంభించడం జరుగుతుందని, అందుకు లబ్ధిదారులందరికీ బ్యాంకు ఋణాలు ఈ నెల ఆఖరి నాటికి పూర్తి చేయాలని బ్యాంక్ అధికారులకు తెలియజేశారు. లబ్ధిదారులందరూ పేదవారే కాబట్టి నిబంధనల పేరుతో బ్యాంకు ఋణాలు అలసత్వం ప్రదర్శించకుండ సక్రమంగా ఋణాలు మంజూరుకు సహకరించాలన్నారు. మిగిలిన ఫేస్-1లో నిర్మిస్తున్న టిడ్కో ఇండ్లకు జూన్ 15వ తేదీ లోపు ఋణాలు మంజూరు చేయాలని, ఫేస్-2లో నిర్మిస్తున్న ఇండ్లకు త్వరగా ఋణాలు మంజూరు చేయాలన్నారు. ఇవే కాకుండా జగనన్నతోడు, జగనన్న కాలనీలకు కూడా ఋణాలు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. లబ్ధిదారులు వివరాల జాబితాలను జివిఎంసి అధికారులు బ్యాంకులకు అందిస్తారని తెలిపారు.

ఈ సందర్భంగా బ్యాంకు అధికారులందరు లబ్దిదారులకు ఋణాలు మంజూరుకు సహకరిస్తామని కమీషనర్ కు హామీ ఇచ్చారు. ఈ సమీక్ష సమావేశంలో జివిఎంసి ప్రాజెక్ట్ డైరెక్టర్ (యు.సి.డి.) పాపునాయుడు ఎపిడిలు, సిఒలు, టిడ్కో కార్యనిర్వాహక ఇంజనీరు, సెంట్రల్ బ్యాంక్, యూనియన్ బ్యాంక్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పంజాబ్ నేషనల్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ బరోడా, బ్యాంక్ ఆఫ్ ఇండియా, కెనరా బ్యాంక్ తో పాటు ఇతర బ్యాంకుల లీడ్ మేనేజర్లు, రీజనల్ బ్యాంక్ మేనేజర్లు తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు భాష, సాహిత్య, సాంస్కృతిక వికాసానికి దీపదారి కొమర్రాజు







ఆంధ్ర విశ్వ కళాపరిషత్ తెలుగు విభాగం ఆధ్వర్యం లో తెలుగు భాష,సాహిత్య,చరిత్ర పరిశోధనా పితామహుడు శ్రీ కొమర్రాజు వేంకట లక్ష్మణరావు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి.ముందుగా కొమర్రాజు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం తెలుగు శాఖాధిపతి ఆచార్య జర్రా అప్పారావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆర్ట్స్ & కామర్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఏ నరసింహారావు మాట్లాడుతూ చరిత్రగర్భంలో తెరమరుగవుతున్న సాహితీ స్రష్ఠ ను గుర్తు చేసుకొని వారి జయంతి వేడుకలు నిర్వహించడం తెలుగు విభాగానికే వన్నె తెచ్చిందన్నారు. కొమర్రాజు లాంటి వ్యక్తి శక్తిగా మారి భాష కోసం, సాహిత్యం కోసం ,చరిత్ర శోధన కోసం కృషిచేశారని వారు పద్నాలుగు భాషలలో పాండిత్యం సంపాదించడమే గాక శాసనాలను పరిశోధించి పరిష్కరించిన గొప్ప మేధావని కొనియాడారు. అటువంటి వ్యక్తి మన తెలుగు వాడుగా పుట్టడం మన అదృష్టమన్నారు.ఆయన ఎన్ని భాషలు నేర్చుకున్నా,ఎన్ని ప్రాంతాలలో ఉద్యోగాలు చేసినా మాతృభాష ను మరువలేదని ఆయన ఎన్నో రచనలు చేసి మాతృభాష కు ఎనలేని సేవ చేసి చిరస్మరణీయుడుగా మిగిలిపోయారన్నారు. విశిష్ట అతిథి గా విచ్చేసిన కొమర్రాజు మనవడు ఆంధ్ర విశ్వకళాపరిషత్ రాజనీతి శాస్త్ర విశ్రాంతాచార్యులు ఆచార్య కొమర్రాజు రవి మాట్లాడుతూ తన తాత కేవలం భాష ,సాహిత్య , చరిత్ర పరిశోధనలకే పరిమితం కాలేదని స్త్రీ విద్య కోసం ,స్త్రీ స్వేచ్ఛ కోసం ,వితంతు పునర్వివాహాల కోసం ,దళితుల అభ్యున్నతి కోసం నిరంతరం కృషిచేసిన సంఘ సంస్కరణ దృక్పధం గల మహోన్నత వ్యక్తి అని ఆయన మనవడుగా జన్మించడం తన పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానన్నారు.ఆయన ఏ పనైనా ఇతరులకు చెప్పటం కంటే చేసి చూపించిన దార్శనికుడన్నారు. గౌరవ అతిథి ఆచార్య జి యోహాన్ బాబు మాట్లాడుతూ తెలుగు భాష,సాహిత్య,చరిత్ర పరిశోధనకు దీపదారి కొమర్రాజని,ఆయనొక నడుస్తున్న విజ్ఞాన సర్వస్వమని,14 భాషలలో విశేష పాండిత్యం కలిగిన కొమర్రాజు బహుభాషా కోవిదుడని, అనువాదకుడని, సాంస్కృతిక పరిరక్షకుడన్నారు.తొలి తెలుగు విజ్ఞాన సర్వస్వ రూపశిల్పి అని,దళితుల చదువుకోసం తానే అధ్యాపకుడిగా మారి చదువు చెప్పిన గొప్ప సంస్కర్త అన్నారు.ప్రధాన వక్త ఆచార్య వెలమల సిమ్మన్న మాట్లాడుతూ కొమర్రాజు తెలుగు దేశంలో జన్మించి రెండు దశాబ్దాలు మహారాష్ట్రలో పనిచేసినా ఇటు తెలుగులోనూ అటు మరాఠీలోనూ విశేషపాండిత్యం సంపాదించి తెలుగు వారికే వన్నె తెచ్చిన క్రాంతిదర్శి అని, ఆయన ప్రతి విషయాన్ని క్షుణ్ణంగా పరిశోధన దృష్టితో విశ్లేషణ చేసేవారన్నారు.తెలుగు భాష ,సాహిత్య సాంస్కృతిక రంగాలకు సహాయసహకారాలందించిన మునగాల రాజా నాయని వెంకటరావు దగ్గర కొమర్రాజు దివానుగా పనిచేసే సమయంలో ఎన్నో శాసనాలను పరిష్కరించటానికి ప్రయత్నించారని, మల్లంపల్లి సోమశేఖరశర్మ,అయ్యదేవర కాళేశ్వరరావు,గాడిచర్ల హరిసర్వోత్తమరావు వంటి శిష్యులను ఉద్దండులుగా తీర్చిదిద్దిన ఘనాపాటి కొమర్రాజ న్నారు.ఆంగ్ల పారిభాషిక పదజాలాన్ని తెలుగులోకి మార్చి తెలుగు పదాలుగా స్థిరీకరణ చేసిన వ్యక్తని ఉదాహరణకు ఆంగ్లంలో యూనివర్శిటీ అనే ఆంగ్ల పదానికి విశ్వవిద్యాలయమని, విశ్వకళాపరిషత్ అని సిద్ధాంతీకరించిన మార్గదర్శకులన్నారు. ఆయన చిన్న వయస్సులో చనిపోవటం మన దురదృష్టమని ఆయనే బ్రతికుంటే నా కంటే ముందే ఆంధ్ర విశ్వకళాపరిషత్ కు ఉపకులపతి అయ్యుండేవారని ఆంధ్రవిశ్వ కళాపరిషత్ మొదట ఉపకులపతి డా కట్టమంచి రామలింగారెడ్డి కొమర్రాజు గూర్చి వివరించారంటే కొమర్రాజు గొప్పతనమేంటో, ఆయన వ్యక్తిత్వమేంటో అర్థమవుతుందన్నారు.సంస్కృతం లోను ఆంగ్లం లోను ఉన్న శాస్త్ర విజ్ఞానాన్ని బైటకు తీసుకురావటానికి కంకణం కట్టుకున్న మహాజ్ఞాని కామర్రాజని, ఔరంగజేబు తన గురువుకు రాసిన ఉత్తరాన్ని కొమర్రాజు అనువాదం చేసారని అటువంటి అసాధారణ ప్రజ్ఞ ,పాండిత్యం ఆయన సొంతమన్నారు.అటువంటి మహనీయుని స్మరించుకోవడం జాతి ఔన్నత్యాన్ని పునర్నిర్మించుకోవటమేన్నారు. సభలో పరిశోధక విద్యార్థుల వ్యాసావళి తో రూపొందిన ఆంధ్ర సాహితి త్రైమాసిక మాసపత్రికను ఆవిష్కరించారు.సభ లో కొన్ని తీర్మానాలు ప్రవేశపెట్టారు.కొమర్రాజు విగ్రహాన్ని మునగాలలో నెలకొల్పాలని,ఆంధ్ర ప్రదేశ్ లో ఏదైనా ప్రభుత్వ కార్యా లయానికి కొమర్రాజు పేరు పెట్టాలని,హైద్రాబాద్ తెలుగు విశ్వవిద్యాలయం లో ఉన్న కొమర్రాజు విజ్ఞాన సర్వస్వ పీఠాన్ని ఆంధ్ర విశ్వకళాపరిషత్ లో ఏర్పాటు చేయాలని ఆయన వర్ధంతి ని శతవర్ధంతి గా ప్రభుత్వమే చేయాలని ప్రతిపాదించారు.

ఈ కార్యక్రమం లో తెలుగు ఆచార్యులు డా అయ్యగారి సీతారత్నం, డా అన్నంశెట్టి ఈశ్వరమ్మ,డా బూసి వెంకటస్వామి ,డా కట్టెపోగు రత్నశేఖర్, డా పెండ్యాల లావణ్య ,డా యల్ గిరీష్ కుమార్,పరిశోధక విద్యార్థులు ,స్నాతకోత్తరవిద్యార్థులు,బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**- ఆచార్య జర్రా అప్పారావు, శాఖాధిపతి**

# 48 గంటల్లో వీధి దీపాల సమస్య పరిష్కారం



## డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి

**విజయనగరం, విజయభాను న్యూస్ :** నగరంలో వీధి దీపాల మరమ్మతులను 48 గంటల్లో పరిష్కరించేందుకు కార్యాచరణ రూపొందిస్తున్నట్లు డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి వెల్లడించారు. బుధవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో వివిధ విభాగాల అధికారులు, సిబ్బందితో సమావేశం నిర్వహించారు. మేయర్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి, ఫ్లోర్ లీడర్ ఎస్ వి వి రాజేష్, కోఆప్షన్ సభ్యులు ఆశపు వేణు, కమిషనర్ ఆర్. శ్రీ రాములనాయుడు, సహాయ కమిషనర్ ప్రసాద్ రావు పాల్గొన్న ఈ సమావేశంలో ముందుగా ఇంజినీరింగ్ విభాగం అధికారులతో చర్చించారు. ఆ తర్వాత ప్రజారోగ్య విభాగం, టౌన్ ప్లానింగ్ విభాగం, 61వ సచివాలయం విషయాలపై సమీక్ష చేపట్టారు. ప్రస్తుతం నగరంలో జరుగుతున్న ప్రగతి పురోగతిపై అడిగి తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో ఆయన మాట్లాడుతూ నగరంలో అభివద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించామన్నారు. మరమ్మతులకు గురైన వీధి దీపాల సమస్యలను 48 గంటల్లోగా పరిష్కరించేందుకు కార్యచరణ రూపొందిస్తున్నట్లు చెప్పారు. పారిశుధ్య పరంగా మరింత మెరుగైన ఫలితాలు రాబట్టేందుకు తగు ఆదేశాలు జారీ చేసామన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో గుర్తించిన అనేక సమస్యలను పరిష్కరించి టెండర్లు పిలిచి పనులు పూర్తయ్యే విధంగా చొరవ చూపామన్నారు. ఇటీవల ప్రారంభించిన మహిళా పార్కులో అంచనాలకు మించి అధిక శాతం మంది ప్రవేశించడంతో పార్కులో అనేక క్రీడా సామాగ్రి మరమ్మతులకు గురైనట్లు గుర్తించామన్నారు. అందువల్ల పది రోజులపాటు పార్కును తాత్కాలికంగా మూసివేస్తున్నట్లు చెప్పారు.

మరమ్మతుల అనంతరం ప్రజా వినియోగంలోకి తీసుకొస్తామని తెలిపారు. డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి మాట్లాడుతూ మరమ్మత్తులకు గురైన ప్రాంతాలను సరిచేసి తదుపరి కౌన్సిల్ ఆమోదం మేరకు ప్రవేశ రుసుమును ఏర్పాటు చేసేందుకు యోచిస్తున్నామన్నారు. దీనివల్ల ఖచ్చితంగా పార్కులోకి ప్రవేశించాలనుకునే వారే టిక్కెట్ తీసుకుని పార్కులోకి వెళ్లేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు.

# ముత్యాలమ్మ పాలెం ఎంపీటీసీ టీడీపీలో చేరిక

## టిడిపి జాతీయ అధ్యక్షులు నారా సమక్షంలో టిడిపి తీర్థం పుచ్చుకున్న ఎంపీటీసీ

**పరవాడ, విజయభాను న్యూస్ :** పరవాడ మండలం ముత్యాల పాలెం పంచాయతీ పరిధిలో గల వైసిపి ఎంపిటిసి సభ్యులు బంగారు రాజు జాతీయ టిడిపి అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు సమక్షంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు... ఈ మేరకు ఎంపీటీసీ సభ్యులు బంగారు రాజుకు ఆయన అనుచరులు సుమారు 200 మందికి మాజీ మంత్రివర్యులు బండారు సత్యనారాయణ మూర్తి టిడిపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు..

ఈ కార్యక్రమంలో...

ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు (బుల్లెట్ బాబు) మండల స్థాయి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జగన్‌కు ఓటు వేస్తే భావితరాలకు నష్టం




## అశోక్ గజపతిరాజు

**శ్రీకాకుళం, విజయభాను న్యూస్ :** వచ్చే ఎన్నికల్లో జగన్‌కు మళ్లీ ఓటు వేసే భావితరాలకు నష్టం చేసిన వారవుతారని కేంద్ర మాజీ మంత్రి పి.అశోక్ గజపతిరాజు అన్నారు. శ్రీకాకుళం నగరంలోని టిడిపి జిల్లా కార్యాలయంలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు కూన రవికుమార్ అధ్యక్షతన ఎన్‌టిఆర్ శతజయంతి ఉత్సవాలు, మినీ మహానాడును బుధవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల్లో 151 సీట్లలో గెలిచిన వైసిపి విర్రవీగుతూ టిడిపి నాయకులపై కేసులు, వేధింపులకు పాల్పడుతోందన్నారు. విద్యుత్, ఆర్‌టిసి, ఇంటిపన్నులు, చెత్తపన్నుల రూపంలో ప్రజల నుంచి రూ.మూడు లక్షల కోట్లను పన్నుల రూపంలో వసూలు చేసిందని చెప్పారు. టిడిపి అధికారంలో ఉన్నప్పుడు కార్యకర్తలకు కొంత అన్యాయం జరిగిందని, వచ్చే ఎన్నికల్లో అధికారంలోకి వచ్చిన తర్వాత వారికి రాజ్యాంగబద్ధమైన పదవులు ఇస్తామని చెప్పారు.

ప్రజల తిరుగుబాటు తప్పదు : వైసిపి పాలనపై ప్రజల తిరుగుబాటు తప్పదని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. ఒకప్పుడు అన్నింట్లో ప్రథమ స్థానంలో ఉండే రాష్ట్రం, ఇప్పుడు అట్టడుగున ఉందన్నారు. ఉత్తర కోస్తా జిల్లాల్లో గతంలో ఎన్నడూ జరగని అన్యాయం వైసిపి ప్రభుత్వంలో జరుగుతోందన్నారు. సైకో పాలనను ఎంత తొందరగా వదిలించుకుంటే రాష్ట్రానికి అంత మంచిదన్నారు. సైకో ముఖ్యమంత్రి కోసం తాను చెప్పనక్కర్లేదని జిల్లాకు చెందిన మంత్రి ధర్మాన, పొరుగు జిల్లా మంత్రి బొత్స సత్యనారాయణ వైసిపిలోకి రాక ముందే చెప్పారన్నారు. ఎన్నికల్లో ప్రలోభాలకు లొంగితే మళ్లీ సైకో పాలనే వస్తుందని హెచ్చరించారు. వచ్చే ఎన్నికల్లో కార్యకర్తలు కష్టపడి పనిచేస్తేనే తెలుగు వారి ఆత్మగౌరవాన్ని నిలబెట్టిన వారమవుతామని చెప్పారు.

వైసిపి ప్రభుత్వాన్ని బంగాళాఖాతంలో కలిపేయాలి

ఎన్‌టిఆర్ పార్టీ పెట్టిన రోజు రాష్ట్రంలో ఉన్న పరిస్థితులే ఇప్పుడూ ఉన్నాయని టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు యనమల రామకృష్ణుడు అన్నారు. జగన్ పాలనలో రాష్ట్రం ఆర్థికంగా విచ్ఛిన్నమైందని విమర్శించారు. టిడిపిని కాపాడుకోవాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందన్నారు. వచ్చే ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వాన్ని బంగాళాఖాతంలో కలిపేయాలన్నారు.

పలువురికి సన్మానం

ఎన్‌టిఆర్ శత జయంతి వేడుకల సందర్భంగా ప్రముఖ రచయిత పద్మశ్రీ యడ్ల గోపాలరావు, అట్టాడ అప్పలనాయుడు, సంగీత విద్యాంసుడు మావుడూరి సత్యనారాయణ శర్మ, ప్రముఖ కూచిపూడి నృత్య కళాకారిణి స్వాతి సోమనాథ్‌ను ఘనంగా సత్కరించారు. వీరితో పాటు ఎన్‌టిఆర్‌తో అనుబంధం కలిగిన పార్టీ సీనియర్ కార్యకర్తలను సన్మానించారు.

ఏడు తీర్మానాలకు ఆమోదం : మినీ మహానాడులో ఏడు అంశాలపై తీర్మానాలను ప్రవేశపెట్టి ఏకగ్రీవంగా ఆమోదించారు. వ్యవసాయ రంగం,-రైతు సంక్షేమం, కొరవడిన ఉపాధి-నిరుద్యోగ సమస్య, కానరాని అభివృద్ధి, మోసకారి సంక్షేమం, కళా, రాజకీయ రంగంలో ఎన్‌టిఆర్ తదితర అంశాలపై తీర్మానాలు చేశారు. కార్యక్రమంలో మాజీ మంత్రులు గౌతు శ్యామసుందర శివాజీ, గుండ అప్పలసూర్యనారాయణ, మాజీ ఎమ్మెల్యేలు బగ్గు లక్ష్మణరావు, కలమట వెంకటరమణ, బగ్గు రమణమూర్తి, పీరుకట్ల విశ్వప్రసాద్, నాయకులు పీరుకట్ల విఠల్‌రావు, సింతు సుధాకర్, వెంకటేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్యాలను అధిగమించాలి

## - ఈవిఎం గొడౌన్లు సిద్ధం చేయాలి

## - రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేశ్ కుమార్ మీనా



**శ్రీకాకుళం, విజయభాను న్యూస్ :** రాష్ట్రవ్యాప్తంగా ఓటర్ల జాబితాలకు సంబంధించి నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేశ్ కుమార్ మీనా జిల్లా కలెక్టర్లను కోరారు. గురువారం జిల్లా కలెక్టర్లు, సంయుక్త కలెక్టర్లతో ఆయన వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈవిఎం గొడౌన్లకు మరమ్మతులు చేయించవలసి ఉంటే వాటిని వెంటనే బాగుచేయించి సిద్ధం చేయాలని అన్నారు. ఈవిఎంల సరఫరాను జూన్ నుండి ప్రారం భించి సెప్టెంబర్ మాసం నాటికి పూర్తిస్థాయిలో అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈవిఎం లపై సిబ్బందికి శిక్షణ చేపట్టాలని కలెక్టర్లకు సూచించారు. ఎపిక్ కార్డుల పంపిణీ, ఈ.ఆర్.ఓ నెట్ -2పై ప్రచారం నిర్వహించాలని అన్నారు. జిల్లాలో ఓటర్ల నమోదు కార్యక్రమానికి సంబంధించి కొత్తగా నమోదు చేయాల్సిన ఓటర్ల వివరాలతో పాటు తొలగించాల్సిన ఓటర్ల వివరాలను కూడా మరోమారు పరిశీలించి జాబితాను సరిచేయాలని చెప్పారు. జిల్లాల వారికి అప్పగించిన లక్ష్యాలను సకాలంలో పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఎపిక్ ద్వారా సరఫరా ప్రక్రియ జరగాలని, స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించి ఈ నెల 25లోగా ప్రక్రియ పూర్తి చేయాలని తెలిపారు. పూర్తిచేసిన వివరాలను జెసి లాగిన్ నందు ఉంచాలని ఆయన స్పష్టం చేశారు. ఈ వీడియో సమావేశంలో జిల్లా కలెక్టర్ శ్రీకేశ్ లాఠకర్, సంయుక్త కలెక్టర్ యం.నవీన్ ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కోతుల స్వైర విహారం



**అనకాపల్లి :** మండలంలోని పలు గ్రామాల్లో కోతులు స్వైర విహారం చేయడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడు తున్నారు. దిగుబడికి వచ్చిన మామిడి కాయలను పూర్తిగా నాశనం చేస్తుండటంతో రైతులు లబోదిబో మంటున్నారు. కోతులు గుంపులుగా రావడంతోతో రోడ్డుపై వెళుతున్న ద్విచక్ర వాహనదారులు, పాదాచారులు బెంబేలెత్తి పోతున్నారు. గత కొంత కాలంగా నాగపురం కృష్ణదేవి పేట, ఏఎల్ పురం, పాత మల్లంపేట, కొత్త ఎల్లవరం గ్రామాల్లో కోతుల బెడవ ఎక్కువగా ఉండటంతో పంటలతో పాటు

ఇళ్ల మీదకు వచ్చి స్థానికులను భయ భ్రాంతులకు గురి చేస్తున్నాయి. దీనిపై అధికారులకు ఫిర్యాదు చేసినా ప్రయోజనం లేదని రైతులు తెలిపారు.

# 'మహానాడు'కు 1000 మంది వాలంటీర్లు

## అతిథులకు కార్యకర్తల ఇళ్లలోనూ ఆతిథ్యం



**రాజమహేంద్రవరం (కాకినాడ), విజయభాను న్యూస్ :** మేమగిరి వద్ద ఈనెల 27, 28 తేదీల్లో నిర్వహించే 'మహానాడు'కు వచ్చేవారికి మెరుగైన వసతి కల్పించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు కమిటీ పేర్కొంది. శుభమస్తు కల్యాణ మండపంలో ఎమ్మెల్యే బుచ్చయ్యచౌదరి, శాసన మండలి మాజీ డిప్యూటీ ఛైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం, జెడ్పీ మాజీ ఛైర్మన్ జ్యోతుల నవీన్, పార్టీ జిల్లా అధ్యక్షుడు కేఎస్ జవహర్, మాజీ ఎమ్మెల్యే సత్యానందరావు, మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, గన్ని కృష్ణ సమావేశమయ్యారు. మహానాడుకు వెయ్యిమంది వాలంటీర్లు సహకారం అందిస్తా రన్నారు. 400 మంది వీఐపీలు వస్తున్నట్లు సమాచారం ఉందని, వసతి ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. రాజమహేంద్రవరం, చుట్టు పక్కల కల్యాణ మండపాలూ అద్దెకు తీసుకుంటున్నామన్నారు. పుష్కరాల తరహాలో తెదేపా నాయకులు, కార్యకర్తల ఇళ్లలోనూ ఆతిథ్యం ఇవ్వాలన్నారు. గన్ని వీరాంజనేయులు, బూరుగుపల్లి శేషారావు, యర్రా వేణుగోపాలరాయుడు, ఆదిరెడ్డి వాసు, కాశీ నవీన్‌కుమార్, చంటి, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# ఈదురు గాలులతో మామిడికి తీవ్ర నష్టం



**కె.కోటపాడు, విజయభాను న్యూస్ :** భారీ ఈదురు గాలులు విధ్వంసం సృష్టించాయి. గంట వ్యవధిలోనే మండలంలోని నాలుగు గ్రామాల్లో మామిడి పంటకు తీవ్ర నష్టం చేకూర్చాయి. మండలంలోని పాతవలస, మర్రి వలస, శృంగవరం, గొట్లాం గ్రామాల్లో వీచిన గాలుల వల్ల భారీ చెట్లు నేలమట్ట మయ్యాయి. తోటల్లో నిండుగా ఉన్న మామిడికాయలు పూర్తిగా నేలరాలాయి. మామిడి తోటల కొమ్మలు విరిగిపోయి దారులు మూసుకు పోయాయి. గంటలో జరిగిన ఇంతటి విధ్వం సం ఎప్పుడు చూడ లేదని రైతులు తెలిపారు. నేల రాలిన మామిడి కాయలను సిపిఐ మండల కార్యదర్శి గొర్లే దేవుడి బాబు ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు బుధవారం నాలుగు గ్రామాల్లో పర్యటించి నష్టాన్ని అంచనా వేశారు.

రెడ్డి అప్పలనాయుడు, బొంతపల్లి రామారావు, పటాన సూర్యకు చెందిన మామిడి తోటలు ధ్వంసమయ్యాయి. వెంటనే నష్ట పరిహారం ప్రకటించాలని ప్రభుత్వాన్ని సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు.

# ప్రాధాన్యరంగాలకు సహకరిస్తే అభివృద్ధి



**పార్వతీపురం, విజయభాను న్యూస్ :** పార్వతీపురం మన్యం దేశంలోనే వెనుకబడిన 112 జిల్లాల్లో ఒకటని, ఈ ప్రాంతం అభివృద్ధికి నీతి ఆయోగ్ నిర్దేశించిన అభివృద్ధి సూచికలకు అనుగుణంగా బ్యాంకులు సేవలు అందించాలని కలెక్టరు నిశాంత్‌కుమార్ సూచించారు. అభివృద్ధికి అవకాశం ఉన్న ప్రాధాన్య రంగాలకు రుణాలు విరివిగా అందించాలని కోరారు. కలెక్టరేట్‌లో జిల్లాలోని బ్యాంకు ప్రబంధకులతో సమావేశం నిర్వహించారు.

మధ్య తరగతి, అల్పాదాయ వర్గాలకు ఇళ్లు కట్టుకునేందుకు రుణాలు ఇవ్వాలన్నారు. జగనన్న తోడు పథకం కింద వచ్చిన రుణ దరఖాస్తులను ఈ నెల 27 నాటికి పరిష్కరించాలని చెప్పారు. మత్స్యకారులకు, చేనేత, స్వయం సహాయక సంఘాలకు, పశు కొనుగోలు పథకాలకు, ముద్ర రుణాలను త్వరితగతిన మంజూరు చేయాలన్నారు.

లీడ్ బ్యాంకు ప్రబంధకుడు జేవీఎల్‌మూర్తి, జిల్లా వ్యవసాయాధికారి రాబర్ట్‌పాల్, డీఆర్‌డీఏ పీడీ కిరణ్‌కుమార్, జిల్లా ఉద్యాన శాఖాధికారి సత్యనారాయణరెడ్డి, పశు సంవర్ధక శాఖాధికారి ఎ.ఈశ్వరరావు, మత్స్య శాఖాధికారి వి.తిరుపతయ్య, జిల్లా పరిశ్రమల అధికారి సీతారామ్ పాల్గొన్నారు.

# 20న మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

## పరవాడ ఏంపిడిఒ హేమసుందర్ రావు వెల్లడి



**పరవాడ (విజయభాను న్యూస్) :** మండలకే ంద్రమైన పరవాడ మండలపరిషత్ సమావేశ మందిరములో పరవాడ ఎంపిపి పైల వెంకటపద్మలక్ష్మి అధ్యక్షన ఈనెల 20వతేథిన ఉదయం పది గంటలుకు సర్వసభ్య సమావేశాన్ని ఏర్పాటు చేయుడము జరుగుతుంది అని పరవాడ ఏంపిడిఒ హేమసుందర్ రావు పేర్కొన్నారు. .ఈ సమావేశానికి ప్రజాప్రతినిధులు విధిగా హాజరుకావాలాని పేర్కొన్నారు

# 20వ తేదీన పాలీసెట్ - 2023 పరీక్ష ఫలితాల విడుదల

**- రాష్ట్ర సాంకేతిక విద్యా శాఖ కమిషనర్, సాంకేతిక విద్య శిక్షణా మండలి చైర్మన్ చదలవాడ నాగరాణి**



అమరావతి (విజయభాను న్యూస్): రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 10వ తేదీన నిర్వహించిన పాలిటెక్నిక్ ఉమ్మడి ప్రవేశ పరీక్ష (పాలీసెట్ - 2023) ఫలితాలను 20వ తేది శనివారం విడుదల చేయనున్నామని రాష్ట్ర సాంకేతిక విద్యా శాఖ కమిషనర్, రాష్ట్ర సాంకేతిక విద్య, శిక్షణా మండలి చైర్మన్ చదలవాడ నాగరాణి తెలిపారు. రాష్ట్ర ఆర్థిక, నైపుణ్యాభివృద్ధి, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి చేతుల మీదుగా ఫలితాల విడుదల జరుగుతుందన్నారు. రాష్ట్ర సాంకేతిక విద్య, శిక్షణా మండలి 2023-24 విద్యా సంవత్సరానికి సంభందించి రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాలిటెక్నిక్ కళాశాలల్లో వివిధ కోర్సులలో ప్రవేశానికి పాలిసెట్ - 2023 పరీక్ష నిర్వహించగా 1,43,625 మంది హాజరయ్యా రన్నారు. పాలిటెక్నిక్ ప్రవేశానికి సంబందించిన వెబ్ కౌన్సిలింగ్ ప్రక్రియ వివరాలను సైతం అదే రోజు ప్రకటిస్తామన్నారు.

ఫలితాలు, ర్యాంకుల వివరాలను ప్రవేశ పరీక్ష ఫలితాల విడుదల అనంతరం https://polycetap.nic.in URL నుండి పొందవచ్చని చదలవాడ నాగరాణి వివరించారు.

# విజయవాడ దుర్గగుడి ఏఈవో వెంకటరెడ్డి సస్పెన్షన్



విజయవాడ: దుర్గ గుడి ఏఈవో వెంకటరెడ్డిపై సస్పెన్షన్ వేటు పడింది. టెండర్ కోసం గుత్తేదారుకు నకిలీ అనుభవ ధ్రువపత్రం జారీ చేసినందుకు ఆయనను ఆలయ ఈవో భ్రమరాంబ సస్పెండ్ చేశారు. అన్నదాన కార్యక్రమానికి సంబంధించిన టెండర్ వ్యవహారంలో ఓ వ్యక్తికి లేని అనుభవం ఉన్నట్లుగా ఏఈవో ఇటీవల ధ్రువీకరణ పత్రం జారీ చేశారు. టెండర్‌లో పాల్గొనేందుకు ఆ కాంట్రాక్టర్‌కు ఏఈవో సహకరించారని ఫిర్యాదులు అందాయి. ఈ విషయాన్ని ఆలయ ఈవో దృష్టికి తేకుండానే ఆయనను కూడా తప్పుదోవ పట్టించాడన్న వ్యవహారంపైనా ప్రాథమికంగా విచారణ జరిపారు. ఆలయంలోనే అంతర్గతంగా విచారణ జరిపిన అనంతరం ధ్రువీకరణ పత్రం జారీ చేసినట్లు తేల్చారు. దీంతో ఆలయ ఈవో భ్రమరాంబ చర్యలు తీసుకుంటూ ఏఈవోపై సస్పెన్షన్ వేటు వేశారు.

# పేదల పక్షాన జగన్ ప్రభుత్వం


**- అమరావతిలో ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు అభ్యంతరం లేదని సుప్రీంకోర్టు ధర్మాసనం స్పష్టీకరణ**

**- గత ప్రభుత్వంలో 5 లక్షల ధర నిర్ణయించే టిడ్కో ఇళ్లు నేడు ఒక్క రూపాయికే**

**- పాదచారుల రహదారి భద్రతా ప్రణాళిక అమలు చేయాలి**

**- ఉపరాష్ట్రపతి, మాజీ ప్రధానిలకు జన్మదిన శుభాకాంక్షలు**

**- ఎంపీ(రాజ్యసభ) విజయసాయి రెడ్డి**



అమరావతి (విజయభాను న్యూస్) : అమరావతిలో పేదలకు ఇళ్ల స్థలాల కోసం జరిగిన న్యాయపోరాటంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం విజయం సాధించిందని రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయి రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు ట్విట్టర్ వేదికగా గురువారం ఆయన ఈ అంశంపై తనదైన శైలిలో స్పందించారు. అమరావతిలో ఇళ్ల స్థలాలు ఇచ్చే విషయంలో అభ్యంతరం లేదని సుప్రీంకోర్టు ధర్మాసనం స్పష్టం చేసిందని ఆయన తెలిపారు. ఈ విజయం పేదల విజయం అని ఆయన అభివర్ణించారు. అమరావతిలో పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వడాన్ని జీర్ణించుకోలేని తేదేపా చేసిన కుట్రలు కుతంత్రాలు ఫలించలేదని అన్నారు.

**గత ప్రభుత్వంలో 5 లక్షల ధర నిర్ణయించే టిడ్కో ఇళ్లు నేడు రూపాయికే....**

గత ప్రభుత్వం రూ. 5లక్షలు ధర నిర్ణయించే టిడ్కో ఇళ్లు నేడు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఒక్క రూపాయికే ఇస్తోందని విజయసాయి రెడ్డి అన్నారు. 300, 365, 430 చదరపు అడుగుల విస్తీర్ణంలో మూడు కేటగిరీల్లో టిడ్కో ఇళ్లు కేటాయిస్తున్నట్లు, ఉచితంగా ఇవ్వడం లేదని, 5 లక్షల రూపాయలు చెల్లించాలని పచ్చ పార్టీ ప్రచారం చేసిన దాంట్లో వాస్తవం లేదని అన్నారు. జగనన్న ఇళ్లు రెండు కేటగిరీల్లో అందిస్తున్నారని గ్రామాల్లో 653.4 చదరపు అడుగులు అనగా 1.5 సెంటు, పట్టణాల్లో 435.6 చదరపు అడుగులు అనగా 1 సెంటు విస్తీర్ణంలో పూర్తిగా ఉచితంగా అందిస్తున్నారని అన్నారు. అదే అసలు నిజమని అన్నారు.

**పాదచారుల రహదారి భద్రతా ప్రణాళిక అమలు చేయాలి...**

2021 సంవత్సరంలో 29200 మంది పాదచారులు రోడ్డు ప్రమాదంలో మరణించారని, 60వేల మంది పాదచారులు గాయపడ్డారని నివేదికలు వెల్లడించాయని విజయసాయి రెడ్డి తెలిపారు. రోడ్డు ప్రమాదంలో మరణించిన ప్రతి పదిమందిలో ఒకరు పాదచారి అన్న గణాంకాలు తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేస్తున్నాయని, ఆందోళన కల్గిస్తున్నాయని అన్నారు. పాదచారుల భద్రత కోసం తయారు చేసిన రహదారి భద్రతా ప్రణాళిక అమలు చేయాల్సిన ఆవశ్యకత ఏర్పడిందని అన్నారు. రహదారులు డిజైన్ చేయడంలో, నిర్మించడంలో, అమలు చేయడంలో ప్రతి స్థాయిలో పాదచారులకు భద్రతా పరమైన సదుపాయాలు కల్పించాలని తద్వారా రోడ్డు ప్రమాదాలు నివారించవచ్చని అన్నారు.

**ఉపరాష్ట్రపతి, మాజీ ప్రధానిలకు జన్మదిన శుభాకాంక్షలు....**

ఉపరాష్ట్రపతి, రాజ్యసభ చైర్మన్ జగ్దీప్ ధన్కర్, మాజీ ప్రధాని, రాజ్యసభ సభ్యులు, దేవగౌడలకు ట్విట్టర్ వేదికగా పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. గురువారం ఈ ప్రముఖులు జన్మదినం సందర్భంగా విజయసాయి రెడ్డి ట్వీట్ చేశారు. భగవంతుడు చక్కటి ఆరోగ్యం, సంతోషంతో దేశానికి మరింత కాలం సేవలందించేలా దీవించాలని కోరుకుంటున్నానని అన్నారు.

# రాష్ట్ర సుభిక్షంగా ఉండాలంటే చంద్రబాబు రావాలి

**- ఘనంగా ప్రారంభమైన ఎన్టీఆర్ శతజయంతోత్సవాలు, మినీ మహానాడు**

**- ముఖ్య అతిథి హాజరైన రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు**






శ్రీకాకుళం (విజయభాను న్యూస్): రాష్ట్ర సుభిక్షంగా ఉండాలంటే మళ్ళీ చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా రావాలని రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు కింజరావు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. శ్రీకాకుళం వేధికగా ఘనంగా ప్రారంభమైన ఎన్టీఆర్ శతజయంతోత్సవాలు, మినీ మహానాడుకు ముఖ్యఅతిథిగా హాజరైన టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు మాట్లాడుతూ ఒక్క ఛాన్స్ అంటూ 151 సీట్లతో గెలిచామని విర్రవీగుతూ రాష్ట్రంలో ప్రతిపక్షం లేకుండా చేద్దామని అడ్డగోలుగా కేసులు పెడుతున్నారని ఏపీ టీడీపీ అధ్యక్షుడు అచ్చెన్నాయుడు. మండిపడ్డారు ఇలా కేసులు పెట్టిస్తుంటేనే బాధగా ఉందని.. తనపైనా, వేలాది ఎకరాలు ప్రజల కోసం దానం చేసిన అశోక్‌గజపతిపైనా కేసులు పెట్టారన్నారు. టీడీపీ మంచి ముహూర్తంలో ఏర్పాటు చేసిన పార్టీ అని.. 'నువ్వూ, నీ తండ్రి, నీ తాత, ముత్తాత కూడా తెలుగుదేశంను ఏపీ చేయలేరు' అన్నారు. వచ్చే ఎన్నికల్లో 160 స్థానాల్లో టీడీపీ గెలిచి అధికారంలోకి వస్తుందని ధీమాను వ్యక్తం చేశారు. రాష్ట్ర పార్టీ అధ్యక్షుడిగా తన హయాంలోనే చంద్రబాబు సీఎం అవుతున్నారున్నారు. తనకు ఉన్న సమాచారం మేరకు రాష్ట్రంలో 2024 మే జూన్‌లో అసెంబ్లీ రద్దు చేసి ఎన్నికలకు వెళ్లే అవకాశం ఉందన్నారు. ముఖ్యమంత్రి ఇటీవల రూటు మార్చి ప్రజల వద్దకు వెళుతున్నారని.. దాన్ని అంతా తిప్పికొట్టాలి అన్నారు. మళ్లీ అధికారంలోకి వచ్చేందుకు జగన్ తనకు పత్రిక లేదు, టీవీ ఛానల్ లేదు, సొంతిల్లు లేదని మాయమాటలు చెబుతున్నారన్నారు. బినామీల పేరుతో బ్యాంకులో ఎన్ని నిధులున్నాయో ఆధారాలతో నిరూపిస్తమన్నారు అచ్చెన్నాయుడు. జగన్‌కు దమ్ముంటే చర్చకు రావాలి అన్నారు అచ్చెన్నాయుడు. చంద్రబాబు లింగమనేని రమేష్ ఇంట్లో ఉండి నెలనెలా అద్దె చెల్లిస్తుంటే దాన్ని జప్తు చేయిస్తామనడం ఏంటి అని ప్రశ్నించారు. రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో ముంచేసిన సీఎంను కొనసాగించకూడదన్నారు. ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాల సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా వంద సభలు పెట్టాలని నిర్ణయించామన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలు ఆలోచించి ఓటు వేసి జగన్‌ను ఇంటికి పంపించాలి అన్నారు టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు అశోక్ గజపతిరాజు. లేదంటే తీవ్ర నష్టం తప్పదని.. ప్రశ్నించే వారిపై దాడులకు దిగినా, అరెస్టులు చేసినా భయపడే ప్రసక్తే లేదు అన్నారు. ఎన్టీఆర్ తమకు ఆత్మాభిమానాన్ని నేర్పారని.. ఆ బాటలోనే పయనిస్తామన్నారు. ప్రభుత్వానికి ఓటు వేయకుంటే పింఛను కట్ చేస్తున్నారని.. అలాంటి దుష్టపాలనలో ఉన్నామన్నారు. ఎన్టీఆర్ వచ్చిన తరువాతే సంక్షేమం అమల్లోకి వచ్చింది అన్నారు మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు. అధికారంలోకి వచ్చిన ప్రస్తుత సీఎం రాష్ట్రాన్ని భ్రష్టుపట్టించారని.. చంద్రబాబు మళ్లీ ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రానికి మంచి రోజులు వస్తాయి అన్నారు.

మరోవైపు నంద్యాలలో జరిగిణ పరిణామాలపై అచ్చెన్నాయుడు స్పందించారు. తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన 'యువగళం' పాదయాత్ర మహా యజ్ఞంలా సాగుతోందని.. వంద రోజులు పూర్తైన సందర్భంగా 175 నియోజకవర్గాల్లో పండగ వాతావరణంలో సంఘీభావ పాదయాత్రలు నిర్వహించామన్నారు. ఆ సమయంలో నంద్యాలలో తెలుగుదేశం పార్టీ నేతల మధ్య ఘర్షణ చోటు చేసుకోవడం దురదృష్టకరం అన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ కేంద్రమంత్రి పూసపాటి అశోక్ గజపతిరాజు,మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు, మాజీ ప్రభుత్వ విప్ కూన రవికుమార్, మాజీ శాసనసభ్యులు గుండా లక్ష్మి దేవి, బగ్గ రమణమూర్తి నియోజకవర్గ ఇంచార్జ్ లు మరియు జిల్లా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# సాహితీవేత్త సూర్యారావుకు చందు పురస్కారం

- ప్రపంచం సాహిత్యం లో తెలుగుకు ప్రాధాన్యత
- గ్రంథాలయాలు కనుమరుగవుతున్నాయి
- మాజీ మంత్రి దాడి వీరభద్రరావు



ద్వారకానగర్ (విజయభాను న్యూస్): ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ దామెర వెంకట సూర్యారావు 'చందు 'పురస్కారాన్ని మాజీ మంత్రి దాడి వీరభద్ర రావు, ఆచార్య చలం, ఆచార్య చందు సుబ్బారావుల చేతుల మీదుగా అందజేసి ఘనంగా సత్కరించారు. చందు సాహితీ సాంస్కృతిక సంస్థ నేతృత్వంలో గురువారం విశాఖపట్నం పౌర గ్రంథాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో డాక్టర్ సూర్యారావు ఈ పురస్కారాన్ని అందుకున్నారు. పురస్కార గ్రహీతకు రూ.పది వేల నగదు, ప్రశంసా పత్రం, జ్ఞాపిక అందజేశారు.

సంస్థ చైర్మన్ ,యుపీఎస్సీ పూర్వ సభ్యులు ఆచార్య కె ఎస్ చలం అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంత వారసత్వాన్ని, సాహిత్యాన్ని ప్రోత్సాహిస్తవారిని గౌరవించినట్లు అవుతుందని సూర్యరావు ఈ పురస్కారానికి ఎంపిక చేస్తామన్నారు.ప్రపంచం సాహిత్యం లో తెలుగుకు ప్రాధాన్యత ఉందన్నారు.ముఖ్య అతిధి మాజీ మంత్రి దాడి వీరభద్రరావు మాట్లాడుతూ సాహిత్య అభిలాష ఉన్నవారంతా వరహాలశెట్టి బుక్ సెంటర్లో కలిసేవారు. అధ్యయనంలో మేటిగా నిలిచిన డాక్టర్ డివి సూర్యారావు మన ఉత్తరాంధ్ర కు గర్వకారణమన్నారు.ఇక్కడ విప్లవ సాహిత్యం, స్వాతంత్రోద్యమ నాటకాలు, సంఘసంస్కరణ, సంస్కర్తలు ఈ ప్రాంతం నుంచే వచ్చారన్నారు.

పుస్తకం గొప్పది.గ్రంథాలయాలు కనుమరుగవుతున్నాయి.వీటి పరిరక్షణ కోసం సాహిత్యవేత్తలు నడుం బిగించాలి.సాహితీ వేత్త చందు సుబ్బారావు మాట్లాడుతూ సాహితీ కారులను తాము ప్రోత్సాహిస్తామన్నారు. పురస్కార గ్రహీత ను డాక్టర్ పి.గోపాల నాయుడు పరిచయం చేస్తూ మానవయ్య నైతిక సామాజిక దృక్పథాన్ని ఆయన సాహిత్యంలో ప్రస్తావించారన్నారుభాగవతం, భారత, రామాయణ ఆధ్యాత్మిక మతసారాన్ని ప్రజలకు అందించారన్నారు.సాహితీ రత్నాకర, సాహిత్య వాచస్పతి, రచయిత, విశ్లేషకులు డాక్టర్ డి.వి. భారతీయ విద్యా కేంద్ర (బి.వి.కె) కళాశాల తెలుగు విభాగాధిపతిగా ఆయన సేవలందించారని తెలిపారు.ఆ సంస్థ కార్యదర్శి ఉప్పల అప్పలరాజు కార్యదర్శి నివేదిక అందజేసారు అన్నారు.ఆచార్య వెలమల సిమ్మన్న, మేడా మస్తాన్ రెడ్డి, అడపా రామకృష్ణ, శేఖర్ మంత్రి ప్రభాకర్ ,పీఏ రాజు, బొట్ట అప్పారావు ,పల్లా జగదీశ్వర్ రావు, ఎస్ హనుమంతరావు, బి పోతన తదితరులు పాల్గొన్నారు. ప్రజా గాయకుడు దేవిశ్రీ ఆలపించిన గేయాలు ఆహుతులను అలరించాయి.

# ప్రజలకు ఇబ్బంది కలగకుండా ట్రాఫిక్ రద్దీని క్రమబద్ధీకరించండి

**- ఫుట్ పాత్ అక్రమణులు తొలగించి రోడ్ సేఫ్టీ స్టికర్లు ఏర్పాటు చేయండి**

**- నగర పరిధిలో ఉన్న సీసీటీవీ కెమెరాలు మరమ్మతులు చేయించండి**

**- నగర పోలీస్ అధికారులు, జివిఎంసి అధికారులతో సమావేశమైన సిపి త్రివిక్రమ వర్మ**



విశాఖ క్రైమ్ (విజయభాను న్యూస్) : నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ సి.యం.త్రివిక్రమ వర్మ, జీవీఎంసీ కమిషనర్ సి.యం.సాయికాంత్ వర్మ,మరియు జీవీఎంసీ జోనల్ కమిషనర్ల తోనూ, నగర లా అండ్ ఆర్డర్ మరియు ట్రాఫిక్ అధికారులతో కలిసి గురువారం నగర పోలీస్ కాన్ఫరెన్స్ హాల్ నందు సమన్వయ సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశం నందు ప్రధానముగా నగరంలో పలు ప్రాంతాలలో ట్రాఫిక్ రద్దీకు కారణమవుతున్న ఫుట్ పాత్ ఆక్రమణలు, రోడ్డు ఆక్రమణలు పై,ముఖ్య కూడళ్ళలో అవసరం మేరకు ప్రకాశవంతమైన లైటింగ్స్, జీబ్రా క్రాసింగ్స్, క్యాట్ ఐయిస్ పెయింటింగ్, రోడ్ సేఫ్టీ స్టికర్స్ ఏర్పాటు వంటి పలు అంశాలను జీవీఎంసీ అధికారులతో చర్చించడం జరిగినది.

ఈ సమావేశంనూ ఉద్దేశించి సిపి త్రివిక్రమ వర్మ మాట్లాడుతూ ముఖ్యముగా ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా, ట్రాఫిక్ రద్దీ తగ్గేందుకు తీసుకోవలసిన చర్యలపై జీవీఎంసీ కమిషనర్ మరియు జోనల్ కమిషనం తోనూ చర్చించడం జరిగినది, నగర పోలీసు శాఖకు జీవీఎంసీ పరిధిలో ఉండే పలు అంశాలను జీవీఎంసీ కమిషనర్ కి వివరించడం జరిగినది, జీవీఎంసీ ఎల్ అండ్ టీ వారితో కలిసి నగరంలో నిర్వహిస్తున్న 232 సీసీటీవీ కెమెరాల మరమ్మత్తుల అవసరం ఉందనీ ,అలాగే చీకటిగా ఉండే ముఖ్య కూడళ్ళలో ప్రకాశవంతమైన లైటింగ్స్ ఏర్పాటుతో రోడ్డు ప్రమాదాలు, క్రైమ్ తగ్గే దిశగా చర్యలపై, ట్రాఫిక్ సిగ్నెల్లు, స్పీడ్ బ్రేకర్స్, సీసీటీవీ కెమెరాలు, రోడ్డు మధ్యలో బ్యారికేడింగ్ వంటి పలు అంశాలను చర్చించి, ఒక కార్యాచరణ ప్రణాళికతో పోలీసు శాఖ మరియు జీవీఎంసీ ఇరు శాఖలూ కలిసి రానున్న నెలలలో ట్రాఫిక్ రద్దీ తగ్గించడంతో పాటుగా ఇతర అంశాలను పూర్తి గా మెరుగుపరచడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో పలువురు జీవీఎంసీ, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.



# ఈ-ఆఫీస్ నిర్వహణలో దేశంలోనే రెండో స్ధానంలో విశాఖ పోర్టు

**66 మంత్రిత్వ శాఖల్లో 2వ స్ధానంలో ఓడరేవులు నౌకాయాన జలరవాణా మంత్రిత్వ శాఖ**



విశాఖపట్నం (విజయభాను న్యూస్) :2022-2023 ఆర్ధిక సంవత్సం మూడో త్రైమాసికంలో.. అత్యంత ప్రతిభావంతమైన డేటా గవర్నెన్స్ నాణ్యతా సూచిలో ( డేటా గవర్నెన్స్ క్వాలిటీ ఇండెక్స్) కేంద్ర పోర్టులు షిప్పింగ్ మరియు జలరవాణా మంత్రిత్వ శాఖ రెండో స్ధానంలో నిలిచింది. నీతి ఆయోగ్ ఈ సర్వేను నిర్వహించింది. ఈ సర్వేలో 5 పాయింట్లకు గానూ కేంద్ర పోర్టులు షిప్పింగ్ జలరవాణా శాఖ 4.7 పాయింట్లను పొంది 66 శాఖల్లో రెండో స్ధానంలో నిలిచింది. పాలనా వివరాల నిర్వహణలో మంత్రిత్వ శాఖ యొక్క నిబద్ధత, సమర్ధతను నీతి ఆయోగ్ లోని అభివృద్ధి పర్యవేక్షణ మరియు మూల్యాంకన కార్యాలయం ప్రత్యేకంగా ప్రశంసించింది.

ఈ-ఆఫీస్ నిర్వహణలో కె అనలిటిక్స్ విభాగంలో ఈ గవర్నెన్స్ సూచీలలో ఏప్రిల్ 2023 గాను అన్ని మేజర్ పోర్టులలో విశాఖపట్నం పోర్టు అధారిటీ రెండో స్ధానంలో నిలిచింది. ఈ ఘనతను సాధించడంలో సహకరించిన పోర్టు ఆపరేటర్లు, స్టివెడోర్స్ కు చైర్మన్ డాక్టర్ అంగముత్తు ధన్యవాదాలు తెలిపారు. మేజర్ పోర్టులలో పనిచేసే ఉద్యోగులు అధికారులు ప్రణాలికా బద్దంగా నిబద్ధతో పని చేస్తే రాబోయే రోజుల్లో పోర్టులు షిప్పింగ్ జలరవాణా శాఖ అలాగే విశాఖపట్నం పోర్టు అధారిటీ సైతం మొదటి స్ధానంలో నిలపవచ్చని విశాఖపట్నం పోర్టు చైర్మన్ ఆశాభావం వ్యక్తం చేశారు.

# సమస్యల తక్షణ పరిష్కారానికే గడపగడపకు మన ప్రభుత్వం

**- 53వ వార్డులో గడప గడపకు మన ప్రభుత్వము కార్యక్రమంలో కె.కె రాజు**



మద్రిపాలెం (విజయభాను న్యూస్): గడపగడపకు మన ప్రభుత్వము కార్యక్రమంలో భాగంగా విశాఖ ఉత్తర నియోజకవర్గం 53వార్డు మహారాణివీధి-1 సచివాలయం 1086297 పరిధి శివనగర్,భాస్కర్ గార్డెన్స్ ప్రాంతంలో విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త,రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె.కె రాజు, 53వ వార్డు కార్పొరేటర్,స్టాండింగ్ కమిటీ మెంబర్ బర్కత్ అలీ తో కలిసి పర్యటించారు.

ఈ కార్యక్రమంలో బాగంగా ఇంటింటికి వెళ్ళి ఇప్పటివరకు ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ ఫలాలను వివరిస్తూ - ప్రజల సమస్యలు తెలుసుకుంటూ పర్యటించారు.ఈ సందర్భంగా కె.కె రాజు మాట్లాడుతూ రాష్ట్రంలో వై.యస్ జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో ప్రజలందరూ సంతోషంగా ఉన్నారని అన్నారు.చంద్రబాబునాయుడు అండ్ కంపినీ కలిసి చేస్తున్న దుష్ప్రచారాన్ని ప్రజలెవరు నమ్మడం లేదని వాళ్ళు అధికారంలో ఉన్నప్పుడు మాటలు మాత్రమే చెప్పేవారని వై.యస్ జగన్మోహన్ రెడ్డి మాత్రం తను చెప్పింది చేతల్లో చేసి చూపిస్తున్నారని అన్నారు. వాళ్ళ చేసేటప్పుడు అంతా కాగితాలపై, పొద్దున్న పేపర్లలో మాత్రమే ఉండేదని, కానీ ఇప్పుడు జగనన్న పరిపాలనలో అంతా ప్రజల చేతికి అందుతోందని, క్షేత్రస్థాయిలో పనులు జరుగుతున్నాయని అన్నారు.ఈ కార్యక్రమంలో 53వ వార్డు అధ్యక్షులు గుజ్జు వెంకటరెడ్డి, యువజన విభాగం జోనల్ ఇంచార్జ్ యం.సునీల్, డైరెక్టర్ రాయుడు శ్రీనివాసరావు, నూకరాజు,53వార్డు నాయకులు షేక్ బాబ్జి,హనుమంతు,జ్ఞానేశ్,సుశీల, జోస్న,సూర్య, జయ,సుజాత,లక్ష్మీ,మంగ,భాస్కరరావు,శాస్త్రి,సీనియర్ నాయకులు చిరంజీవి,హరిపట్నాయక్,కె.చిన్నా,రాఘవులు,వెంకటేష్,బాను, జీవీఎంసీ అధికారులు,సచివాలయం సిబ్బంది,వాలంటరీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తప్పుల్లేని ఓటర్ల జాబితాను తయారు చేయాలి

**జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి ఎస్**



విజయనగరం(విజయభాను న్యూస్): ఓటర్ల జాబితా లోని మార్పులు చేర్పులను బి.ఎల్.ఓ ఆధ్వర్యం లో తనిఖీ చేసి తప్పులు లేని ఓటర్ల జాబితాలను సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి ఎన్నికల రిటర్నింగ్ అధికారులకు సూచించారు. క్లెయిమ్స్, అభ్యంతరాలను వ్యక్తిగతంగా పరిశీలించి క్లోజ్ చేయాలని అన్నారు. మండల వారీగా ఓటర్ల జాబితాలను విశ్లేషించుకొని జనాభా నిష్పత్తి కి తగ్గట్టుగా జస్టిఫికేషన్ ఉండేలా చూడాలన్నారు. ఇప్పట్నుంచే ఈ ప్రక్రియ ప్రారంభించాలని అన్నారు.గురువారం రాష్ట్ర ఎన్నికల అధికారి ముకేష్ కుమార్ మీనా జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ జిల్లా ఎనికల సరళి పై రూపొందించిన ఎస్.ఓ.పి (స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్) ను పిపిటి ద్వారా వివరించారు. వోటర్ల జాబితా సవరణ పై, ఈ వి ఎం గోడౌన్ స్టేటస్ , ఎపిక్ కార్డుల పంపిణీ , పోలింగ్ స్టేషన్ల నిర్వహణ, సిబ్బంది నియామకం, రాండమైజేషణ్, శిక్షణలు, డాటా అప్లోడ్ చేయడం తదితర ఎన్నికల ప్రక్రియ కు అవసరమైన అన్ని అంశాల పై సమగ్రంగా ఎస్.ఓ.పి ని తయారు చేసి వివరించారు. అదే విధంగా మరో 5 గురు కలెక్టర్ లు కూడా వారి ఎస్.ఓ పి లను రాష్ట్ర ఎన్నికల అధికారికి వివరించారు. సమావేశం అనంతరం కలెక్టర్ నియోజక వర్గాల రిటర్నింగ్ అధికారులకు పలు సూచనలు జరీ చేసారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జే.సి మయూర్ అశోక్, డి.ఆర్.ఓ గణపతి, అర.డి.ఓ సూర్యకళ., ఉప కలెక్టర్ లు పద్మలత, సూర్య నారాయణ, శేష శైలజ, నూక రాజు, తదితరులు పాల్గొన్నారు.

# జనసేన పార్టీకి ఝులక్ ఇచ్చిన ఎన్నికల సంఘం




అమరావతి, **(విజయభాను న్యూస్)** : కేంద్ర ఎన్నికల సంఘం తీసుకున్న నిర్ణయం జనసేన పార్టీ కి తలనొప్పిగా మారింది. పవన్ కళ్యాణ్ పార్టీ గాజు గ్లాస్ గుర్తును కోల్పోయింది. దేశ్యాప్తంగా గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల వివరాలను వెల్లడించింది. తెలుగు రాష్ట్రాల్లో రెండు, తెలంగాణలో నాలుగు పార్టీలకు గుర్తింపు దక్కింది. ఏపీ నుంచి వైఎస్సార్‌సీపీ, టీడీపీలు ఉన్నాయి. తెలంగాణ నుంచి బీఆర్ఎస్, ఎంఐఎం, బీఆర్ఎస్, టీడీపీ, యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీలు రాష్ట్ర పార్టీ హోదా పొందినట్లు ఈసీ తెలిపింది. తాజా జాబితా ప్రకారం.. ప్రస్తుతం కేటాయించిన గుర్తులను ఆ రాష్ట్రాల్లో రిజర్వ్ చేయనుంది. అలాగే కేంద్ర ఎన్నికల సంఘం 193 ఫ్రీ సింబల్స్‌ను విడుదల చేసింది. ఇందులో జనసేనకు కేటాయించిన గాజు గ్లాస్ (గ్లాస్ టంబ్లర్) కూడా ఉంది. గతంలో జనసేన పార్టీకి ఈ గుర్తునను కేటాయించగా.. తాజా ఉత్తర్వుల్లో మాత్రం దాన్ని ఫ్రీ సింబల్‌గానే ఉంచింది. దీంతో జనసేన పార్టీ గాజు గ్లాస్ సింబల్ కోల్పోయినట్లు చెబుతున్నారు. ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ఈసీ కామన్ ఫ్రీ సింబల్స్‌ను విడుదల చేస్తుంది.

ఎన్నికల సంఘం రాజకీయ పార్టీలకు గుర్తుల్ని కేటాయిస్తుంది. గుర్తింపు పొందిన పార్టీలకు కేటాయించే గుర్తులను రిజర్వ్‌డు గుర్తులుగా ఉంటాయి. ఈ సింబల్స్‌ను ఇంకెవరికి కేటాయించరు. ఇక రెండో ఫ్రీ సింబల్స్.. కొత్తగా స్థాపించిన పార్టీలు, గుర్తింపులేని రిజిస్టర్డ్ పార్టీలు, స్వతంత్ర అభ్యర్థులకు ఈ ఫ్రీ సింబల్స్ కేటాయిస్తారు. ఎన్నికల సంఘం ఫ్రీ సింబల్స్ జాబితాను ఎప్పటికప్పుడు విడుదల చేస్తూ ఉంటుంది. కొత్తగా స్థాపించిన పార్టీలు, రిజిస్టర్డ్ పార్టీలు, స్వతంత్ర అభ్యర్థులకు సంబంధించి.. ఎన్నికల్లో పోటీ చేసే సమయంలో గుర్తుల కోసం దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. వారికి ఫ్రీ సింబబ్స్ నుంచి మూడు ఆప్షన్లను ఇస్తారు.

అందులో నుంచి ప్రాధాన్య క్రమంలో ఎంచుకోవాలి.. అప్పుడు ఈసీ పరిశీలించి వారికి గుర్తును కేటాయిస్తుంది. ఒకవేళ ఒకే గుర్తుకు పార్టీలు తొలి ప్రాధాన్యం ఇస్తే డ్రా తీస్తారు. ఏ రాజకీయ పార్టీ అయినా గుర్తును స్థిరంగా ఉంచుకోవాలంటే ఎన్నికల్లో పోటీ చేయాలి. అలాగే ఎన్నికల సంఘం నిబంధనల మేరకు నిర్ణీత శాతం ఓట్లు పొందాలి.

# పేదల ఇళ్లను సమాధులు అనడానికి నోరెలా వచ్చింది ?

**- బలహీన వర్గాలు బానిసలుగానే ఉండాలన్నది బాబు నినాదం**

**- ఏపీ కళింగా కార్పొరేషన్ డైరెక్టర్, మహిళా జోనల్ ఇంచార్జ్ బెందాళం పద్మావతి**



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : రాష్ట్రంలోని బడుగు బలహీన వర్గాల వారికి ప్రభుత్వం ఇచ్చే భూమిని సమాధులతో పోల్చడానికి చంద్రబాబుకు నోరు ఎలా వచ్చిందని? ఏపీ కళింగా వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ వైఎస్ఆర్సిపి మహిళా జోనల్ ఇంచార్జ్ బెందాళం పద్మావతి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ముఖ్యమంత్రిగా వైయస్ జగన్మోహన్ రెడ్డి బాధ్యతలు స్వీకరించాక పేద , బడుగు బలహీన వర్గాల అంభ్యున్నతి కోసం ఒక మహా యజ్ఞానికి శ్రీకారం చుట్టారని ఆమె అన్నారు. రాష్ట్రంలో ఇల్లు లేని నిరుపేద కుటుంబలు ఉండకూడదని నిర్ణయించుకుని ఆ మేరకు రాష్ట్రవ్యాప్తంగా ఇల్లు లేని నిరుపేదలకు 30 లక్షలకు పైగా వైయస్ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో ప్రభుత్వం ఇల్లు ఇస్తున్నప్పుడు చంద్రబాబుకు కన్ను కుట్టిందని పద్మావతి తెలిపారు. రాష్ట్రంలో ఉన్న బలహీన వర్గాలు ఎప్పుడు బానిసలుగా మాత్రమే ఉండాల నే దురుద్దేశం కలిగిన చంద్రబాబు పేదవారికి ఎట్టి పరిస్థితుల్లో నివాసానికి ఇల్లు ఉండరాదని కంకణం కట్టుకొని తన పెత్తందారులతో కేసులు వేయించి కోర్టులకి ఎక్కి మోకాలు అడ్డుపెట్టించారని, చివరకు రాజధాని ప్రాంతంలో పేదలకు ఇల్లు కేటాయిస్తే ఇక్కడి డెమో గ్రఫీ ఇమ్బ్యాలెన్స్ వస్తుందని హైకోర్టు, సుప్రీంకోర్టులో కేసులు వేయించి మొట్టికాయలు తినిన సంగతి అందరికీ తెలిసిందని పద్మావతి అన్నారు. చంద్రబాబు అధికారంలో ఉన్నప్పుడు ఏనాడైనా పేదలకు ఇంటి కోసం సెంటు భూమి నైనా కేటాయించాడా అని సూటిగా ప్రశ్నిస్తున్నానని పద్మావతి అన్నారు. 2014 నుండి 2019 వరకు రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలలో అర్హులైన పేదలకు ఎంతమందికి ఇల్లు ఇచ్చాడో సమాధానం చెప్పగలడా అని ఆమె ప్రశ్నించారు ? పేదవాడు ఇల్లు లేకుండా ఉండకూడదని ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రతి పేదవాడికి నివాసం ఏర్పాటు చేస్తుంటే చంద్రబాబుకు ఎందుకింత కడుపు మంటని పద్మావతి అన్నారు. అసలు పేదల పట్ల బాబు ఆలోచన ఏంటని ఆమె ప్రశ్నించారు? మొత్తానికి బాబు పేదలకు వ్యతిరేకి అనేది పెందుర్తి సభలో ఆయన మాటలతో నిరూపించుకున్నాడని పద్మావతి అన్నారు.

ఇవన్నీ గమనిస్తున్న ఆంధ్ర రాష్ట్ర ప్రజలు రానున్న ఎన్నికల్లో చంద్రబాబుకు తగిన గుణపాఠం చెప్పి జననేత జగనన్న పాలన ను మెచ్చి మళ్లీ జగనన్ననే ముఖ్యమంత్రి ని చేయడంలో ఎటువంటి సందేహం లేదని పద్మావతి అన్నారు.

VIJAYABHANU - Visakhapatnam

Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com